




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
శనివారం 3, జనవరి, 2026





# దటీజ్ దయానంద్

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:** ప్రస్తుత సమాజంలో పదవులు,గొప్ప పేరు,పట్టుబడి కోరుకునేవారు చాలామంది ఉంటారు.అయితే ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండాలి,ఉన్నత శిఖరాలు అధిరోహించిన అణిగి మణిగి ఉండాలి అంటూ తానే ఒక నిదర్శనంగా నిలిచిన నాయకుడు..రాజకీయ ప్రత్యర్థులే కాదు సపక్షంలోని వారి సైతం హవాలా డబ్బుతో అనేక అడ్డంకులు సృష్టిస్తూ, తన ప్రతిష్టకు భంగం వాటిల్లెలా అనేక ప్రయత్నాలు చేస్తున్న,తాను నమ్మిన సిద్ధాంతం కోసం,తాను ఏర్పరచుకున్న లక్ష్యం కోసం కార్యదీక్షతో కంకణం కట్టుకుని ముక్కు సూటి తనంతో ఒకవైపు ముందుకు సాగుతూ,మరోవైపు మంచితనాన్ని తన ఆభరణంగా ధరించి మంచి మనిషిగా ప్రజల మనలను పొందుతున్న నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్.తనని తన కుటుంబాన్ని నమ్మి,ఆదరించి ప్రజాక్షేత్రంలో తమకంటూ ఒక స్థానాన్ని కల్పించిన ప్రజల కోసం, ప్రత్యర్థులు అనేక ఆరోపణలు చేస్తున్న అదరక బెదరక అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సమస్యలను పరిష్కరించడమే కాకుండా,సమస్యతో తన చెంతకు వచ్చిన రాజకీయ ప్రత్యర్థుల సమస్యలను సైతం తీరుస్తూ రాజకీయాల్లో విద్యావంతుడుగా తన మార్కును చూపిస్తున్నాడు.

వివరాలు 2లో..

2లో

- నిరాడంబర నేత... విలువల కలబోత
- ముక్కుసూటి తనమే ఆయన నైజం
- మంచితనమే ఆయన ఆభరణం



# ప్రైవేట్ స్కూల్ బస్సు బోల్తా

వివరాలు 2లో..

- మద్యం మత్తులో బస్సు డ్రైవర్?
- బస్సులో వందకు మందిపైగా చిన్నారులు
- తప్పిన పెను ప్రమాదం
- స్కూల్ యాజమాన్యంపై విమర్శలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** స్కూల్ పిల్లలతో వెలుతున్న స్కూల్ బస్సు బోల్తా పడిన ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. పరిమితికి మించి బస్సులోఎక్కించి అతివేగం, ప్రమాదానికి కారణమై స్కూల్ పిల్లల విషయంలో స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వైఖరికి ఈ ప్రమాదం అద్దం పడుతుంది. వేంసూరు మండలం మొద్దులగూడెంలోని శ్రీ వివేకానంద విద్యాలయం ప్రైవేట్ స్కూల్ చెందిన బస్సు స్కూల్ పిల్లలను ఎక్కించుకొని శుక్రవారం సాయంత్రం మొద్దుల గూడెం నుండి బయలుదేరి పెనుబల్లి మండలం పరిధిలోని గణేష్ పాడు సమీపంలో అదుపుతప్పి పక్కనే ఉన్న కాలువలో బోల్తా పడింది. ఈ సమయంలో బస్సులో సుమారు వందమంది పైగా ఒకటి నుంచి ఐదో తరగతి పిల్లలు ఉన్నారు.



# కేఎల్ఆర్ ఇంజనీర్ కాలేజ్ బస్సు బోల్తా...

వివరాలు 2లో..

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) -** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వాపురం మండలం మొండికుంట సాయిబాబా ఆలయ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కేఎల్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తా పడింది. మణుగూరు నుంచి విద్యార్థులను ఎక్కించుకుని పాల్వంచ వెళ్తుండగా శుక్రవారం ఉదయం సుమారు 9గంటల సమయంలో ఈ దురెటన చోటుచేసుకుంది. ఎదురుగా వేగంగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టకుండా తప్పించే క్రమంలో డ్రైవర్ ప్రయత్నించగా... బస్సు అదుపుతప్పి పక్కనే ఉన్న గొయ్యిలో పల్టీ కొట్టింది. ప్రమాద సమయంలో బస్సులో దాదాపు 42మంది విద్యార్థులు ఉన్నారు. బస్సు ఒక్కసారిగా బోల్తా పడటంతో విద్యార్థులు భయంతో హాహాకారాలు చేశారు. ఈ ఘటనలో 32మంది విద్యార్థులకు గాయాలయ్యాయి.

- 42మంది విద్యార్థులకు తీవ్ర గాయాలు
- రాష్ట్ర వ్యాప్తంగా భయాందోళనకు గురి చేసిన ఘటన...
- ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించే క్రమంలో పల్టీ కొట్టిందా?
- ఆపదారేధవుడు పర్వత నరేష్ కు హ్యాట్సాఫ్ చెప్పిన పలువురు
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి : తల్లిదండ్రులు

# కేఎల్ఆర్ ఇంజనీర్ కాలేజ్ బస్సు బోల్తా...



మొదటి పేజీ తరువాయి

ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. బస్సులో చిక్కుకున్న విద్యార్థులను స్థానికులు బయటకు తీసి సపర్యలు చేశారు.

**ఘటన స్థలానికి హుటా హుటినా చేరుకున్న సీఐ అశోక్ రెడ్డి ఎస్సై రాజేష్**

సమాచారం తెలుసుకోగానే హుటా హుటిన ఘటన స్థలానికి చేరుకొని బస్సు పడిపోయిన సంఘటన చూసి సీఐ నివ్వెరపోయారు. సమీప గ్రామం మొండికుంట నుండి రెండు జేసీపీలను తెప్పించి బోల్తా కొట్టిన బస్సును గట్ల నుండి తీయించి క్షతగాత్రులను 108 ద్వారా మరి కొన్ని ప్రైవేటు వాహనాల ద్వారా భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

**పర్వత నరేష్ కు హ్యాట్సాఫ్ చెప్పిన పలువురు**

కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు పర్వత నరేష్ సేవలను అధికారులు, స్థానిక ప్రజలు ప్రశంసించారు. సమాచారం తెలియగానే ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గురైన విద్యార్థినీ, విద్యార్థికి సుమారు రెండు గంటలు శ్రమించి విద్యార్థి లోపల ఉండటం చెయ్యి బయట ఉండడంతో బస్సు ఆమె చేయి పడిపోవడంతో ప్రాణంతో కొట్టుమిట్టాడుతున్న ఆమెను దగ్గరుండి రక్షించి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించడానికి పలువురు హ్యాట్సాఫ్ చెప్పారు. నరేష్ సకాలంలో స్పందించకపోతే ఆ అమ్మాయి పరిస్థితి ఏమై ఉంటుందోనని ఊహించుకుంటేనే భయమేస్తుందని చూసిన ప్రతి ఒక్కరూ చెప్పుకోవడం నిజంగా గర్వ కారణమే అని చెప్పవచ్చు.

**మెరుగైన వైద్యం అందించాలి - ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

మొండికుంట సమీప ప్రాంతంలో కెవల్ఆర్ కాలేజ్ బస్సు ప్రమాదానికి గురి కావడం విద్యార్థినీ, విద్యార్థులు గాయాలతో ఉండటంతో ఈ విషయం తెలవగానే తాను దిగ్రాంతిని వ్యక్తం చేశారు. కారులు ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా మెరుగైన వైద్యం కోసం తక్షణమే ఖమ్మం, హైదరాబాద్ పట్టణ ప్రాంతాలకు తరలించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ఇంకా అశ్వాపురం పోలీస్ సిబ్బంది, స్థానిక యువకులు, గ్రామస్తులు సహకరించారు.

# దటీజ్ దయానంద్

మొదటి పేజీ తరువాయి

ఆకలితో ఉన్నవారికి గుప్పెడు అన్నం,ఆపదలో ఉన్న వారికి కొంచెం సహాయం,బాధలో ఉన్న వారికి నేనున్నానని ఓదార్పు,ఏ దిక్కు లేని వారికి దిక్సూచిగా నిలిచి నిజమైన మానవత్వం కలిగిన మంచి కుటుంబం నుంచి వచ్చిన నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్.స్వలాభం కోసం కాకుండా ప్రజా శ్రేయస్సు కోసం,ప్రగతి కోసం అని నిత్యం పరితపించే కల్మషం లేని నాయకుడు దయానంద్.2023 అక్టోబర్ నెల కంటే ముందు వరకు తన కష్టార్జితం నుండి కొంత ధనాన్ని ప్రజాసేవ కోసం నిస్వార్థంగా ఖర్చు పెడుతూ సేవ చేస్తున్న రాజకీయ ప్రత్యర్థులు ఎన్నో అవరోధాలు,అడ్డంకులు సృష్టించిన,తాను నమ్మిన సిద్ధాంతాన్ని విడవక,ఆపదలో ఉన్న వారికి కొండంత అండగా,పేదింటి వారికి కష్టంలో పెద్దదిక్కుగా మారి అసాధారణ పట్టుదలతో అంచలంచలమైన ఆత్మవిశ్వాసంతో,ఏదో సాధించాలనే తపనను కలగలిపి ప్రజలలో జన శక్తిగా ఎదిగిన నేత మట్టా దయానంద్.2023 వరకు దయానంద్ వెంట నడవాలన్న, ఆయన చేసే సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలన్న నాటి పాలకుల ఆంక్షలకు,ఒత్తిళ్లకు లోనై వెంట నడవాలి అనుకున్న నాయకులు సైతం వెనకడుగు వేసిన మనోధైర్యం కోల్పోకుండా ప్రజలే తన బలం,బలగం అంటూ,తన తోటి ఉన్న ఆరేడుగురు మట్టా సైన్యంతోనే అనేక సేవా కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహించాడు.ఎన్నికల సమయం ఆసన్నమైన సమయంలో ఓ బహిరంగ చర్చ కార్యక్రమంలో రాజకీయ ప్రత్యర్థులు అవమానపరిచిన కృంగిపోకుండా అవమానాలే దీవెనలుగా భావించి ముందుకు సాగాడు.ఎక్కడైతే కోల్పోయామో అక్కడే సాధించాలని అనే దృఢ సంకల్పంతో తన నామినేషన్ విషయంలో అడ్డంకులు సృష్టించిన 2023 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తన భార్యను బరిలో దింపి గెలిపించుకున్న నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్.రోజురోజుకు సరికొత్త రాజకీయ ఆలోచనలతో ముందుకు సాగుతూ,దైవం అంటే గుళ్లో ఉండే విగ్రహం మాత్రమే కాదని మనలోని మానవత్వంమే అని నమ్మినవాడు,ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న నానుడిని తన చేతలలో చూపినవాడు,తన మాటతో,తన స్పర్శతో నేనున్నానని భరోసా కల్పించిన వాడు దయానంద్.ఎవరికైనా కష్టం వచ్చిన విషయం తెలిస్తే చాలు వెంటనే స్పందించి,వారి కష్టాల్లో పాలుపంచుకుంటూ,పేద, ధనిక అనే తేడా లేకుండా సేవా సంకల్పంగా ముందుకు దూసుకు వెళ్తున్న నాయకుడు మట్టా.నియోజకవర్గ ప్రజల మనసుల్లో మనసున్న మారాజుగా స్థానం సంపాదించుకొని ప్రతి ఒక్కరికి బంధువుగా మారిన డాక్టర్ మట్టా దయానంద్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని జన్మదిన శుభాకాంక్షలతో... "నేటి దినపత్రిక సూర్య".

# ప్రైవేట్ స్కూల్ బస్సు బోల్తా

మొదటి పేజీ తరువాయి



బస్సు బోల్తా పడిన వెంటనే ఘటనాల స్థలాన్ని చేరుకున్న స్థానికులు పోలీసులకు, అంబులెన్స్ కి సమాచారం అందించి సహాయక చర్యలు చేపట్టారు.ఈ ప్రమాదంలో కొందరు పిల్లలకు స్వల్ప గాయాలు కాగా మరికొందరి చిన్నారులకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన పిల్లలను పెనుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి, తిరువూరు ఆసుపత్రికి తరలించారు. పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి ఏడు మంది చిన్నారులను తరలించి ప్రథమ చికిత్స అందించారు. వీరిలో తీవ్రంగా గాయపడిన వారిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కొందరు పిల్లల పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. స్కూలు బస్సు బోల్తా పడడడంతో బస్సు డ్రైవర్ సహాయక చర్యల్లో చేపట్టకుండ పట్టకుండా అక్కడి నుండి పరారవడం గమనార్హం. డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు సమాచారం. పరిమితికి మించి బస్సులో పిల్లలు ఎక్కించడం పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్కూల్ యాజమాన్యాల నిర్లక్ష్య వైఖరికి పలువురు విమర్శలు చేస్తున్నారు. అట్టి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. ప్రమాద ఘటన తెలిసిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్, కల్లూరు డివిజనల్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# కలెక్టర్‌ను సత్కరించిన చాంబర్ సభ్యులు



**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన**

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** 2026 నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను కలుసుకొని కొత్తగూడెం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు కొదుమూరు శ్రీనివాస్ రావు, కార్యదర్శి కంభంపాటి రవి ల పట్టు శాలువతో ఘనంగా సత్కరించారు. అలాగే పూల బొకే అందించి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు అనిల్, కొత్త శ్రీనివాస్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసిన తుళ్లూరి బ్రహ్మయ్య



**అశ్వాపురం సూర్య మేజర్ న్యూస్)-** నూతన సంవత్సర సందర్భంగా హైదరాబాద్ సీఎం కార్యాలయంలో తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రేవంత్ రెడ్డిని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ మాజీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.

# 42 శాతం బిసి రిజర్వేషన్ పెంచిన తర్వాతనే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలి





**అన్ని రంగాలలో దామాషా ప్రకారం బీసీలకు ప్రాముఖ్యత కల్పించాలి**

**బీసీ జేపీసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, కన్వీనర్ మడత వెంకట్ గౌడ్**

**మంత్రులకు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేత**



**ఇల్లందు ఆర్సి,సూర్య (మేజర్ న్యూస్) -** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు పరిచిన తర్వాతనే రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ బిసి జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ లు మంత్రి పొన్నం ప్రభాకర్, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, బిజెపి శాసనసభ్యులు మహేశ్వర్ రెడ్డి లకు విజ్ఞాపన పత్రాలను అందజేశారు. బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్ ఖరారు అయిన తర్వాతనే రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలని, బిల్లు పార్లమెంట్లో ఆమోదం పొందటానికి అన్ని రాజకీయ పార్టీలు ఒత్తిడి తేవాలని కోరారు. ఒకవేళ ఈ బిల్లుపై కేంద్రం దిగి రాకపోతే కాంగ్రెస్ పార్టీ ద్వారా ఇండియా కూటమి మద్దతుతో బిల్లును ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయనున్న వివిధ నామినేటెడ్ పోస్టులను బీసీల జనాభా దామాషా ప్రకారం భర్తీ చేయాలని , కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ సందర్భంగా బీసీలకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని, ప్రభుత్వ కాంట్రాక్ట్ లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని,బీసీ విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను చెల్లించాలని, బీసీ,ఎంబీసీ కార్పొరేషన్లకు, బిసి కులాల ఫెడరేషన్లకు నిధులు కేటాయించి 100% రాయితీకి అర్హులైన బీసీలకు రుణాలు ఇవ్వాలని, అదేవిధంగా బిసి ఆత్మగౌరవ భవనాల నిర్మాణాలకు నిధులు కేటాయించాలని, సమాచార కమిషనర్ నియామకాల్లో బీసీలకు ఒక్కరికి కూడా అవకాశం కల్పించలేదని కాబట్టి దామాషా ప్రకారం సమాచార కమిషనర్లుగా ముగ్గురికి అవకాశం కల్పించాలని కోరారు.

# ఘనంగా మహమ్మద్ అబ్దుల్ కబీర్ నాలుగవ సంస్మరణ సభ..

### కబీర్ సేవలను కొనియాడిన వక్తలు..



**దమ్మపేట, సూర్య(మేజర్న్యూస్ ) –** మండల కాంగ్రెస్ నాయకుడు స్వర్గీయ మహమ్మద్ అబ్దుల్ కబీర్ నాలుగోవ సంస్మరణ సభ మండల కేంద్రంలోని ఉలవల రాంబాబు హెూటల్ వద్ద శుక్రవారం కబీర్ స్నేహితులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందఠరేగా కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు కబీర్ ఉదార స్వభావాన్ని గురించి ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ క్రమంలోనే స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు మాట్లాడుతూ మరణించినా.. ప్రజల హృదయాలలో జీవించే వ్యక్తులు కొందరే ఉంటారని మరణించిన వ్యక్తికి సంస్మరణ సభలను ఏర్పాటు చేసి ఆయన జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం లోనే ఆయన గొప్పతనం పలువురికి అర్థం అవుతుందన్నారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం వెనకడుగు వేయని మహా నాయకుడు కబీర్ అని అన్నారు అనంతరం మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు మాట్లాడుతూ ఆయనను నమ్ముకున్న వారి కోసం తుది శ్వాస వరకు ఆదరాభిమానాలతో జీవించిన మహా నాయకుడు మహమ్మద్ అబ్దుల్ కబీర్ అని అన్నారు. వ్యవసాయ రంగంలో ఎందరికో ఆదర్శంగా నిలిచిన మహమ్మద్ అబ్దుల్ కబీర్ కుటుంబానికి పెద్దదిక్కుగా కడవరకు నిలిచారని ఆయన చేసిన సేవలను ఆదర్శంగా తీసుకొని ప్రస్తుతం ఉన్న యువకులు ముందుకు సాగాలన్నారు. తొలుత కార్యక్రమంలో పాల్గొన్న పలువురు కబీర్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు షేక్ రహీం, మండల కాంగ్రెస్ నాయకులు చిన్న శెట్టి యుగంధర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అత్తులురి వెంకట రామారావు, గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీను, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్, సేవాదళ్ నాయకులు ఉలవల రాంబాబు, పాస్టర్ దేవయ్య, పాకనాటి శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు షేక్ గోరే, ఎస్సీ సెల్ నాయకులు కందుల వెంకటేశ్వరరావు, ఎలికే ఏసు పాదం, మాజీ సర్పంచ్ సోయం రాజు, వార్డు సభ్యులు ఉయ్యాల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ.



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని సులానగర్ జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో యుటిఎఫ్ టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో 2026 సంవతరంనకు డైరీ,అధ్యాపక దర్శిని , క్యాలెండర్ ను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి. దేవదాస్ ఆవిష్కరించినట్లు శుక్రవారం తెలిపారు. అనంతరము మాట్లాడారు. డైరీ తో పాటు, ఉపాధ్యాయులకు అందించిన ,అధ్యాపక దర్శిని, ఉపాధ్యాయులకు సమగ్ర మార్గదర్శకంగా ఉపయోగపడుతుందని, ప్రతి ఉపాధ్యాయుడు శ్రద్ధగా అధ్యయనం చేసి, విద్యా వ్యవస్థ అభివ ృద్ధికి మరింత సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యు టి ఎఫ్ . రాష్ట్ర కార్యదర్శి కిషోర్ సింగ్ ,మండల అధ్యక్షులు హరి కుమార్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ ,ఉపాధ్యక్షులు మాన్ సింగ్ ,రాజు ,లక్ష్మీనారాయణ,వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు లక్ష్మయ్య ,మురళీధర్ రావు,సునీత , దీపా , శ్రీలక్ష్మి ,స్వరూప, మమత ,శ్రీను , సి ఆర్ పి. బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్నేహపూర్వక క్రికెట్ టోర్నీ





### విజేతగా కృష? మోహన్ ఎలెవన్ జట్టు

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్) –** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మణుగూరు ఫోటో గ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక నేతాజీ సుభాష్ చంద్రబోస్ క్రీడా మైదానంలో క్రికెట్ టోర్నీ నిర్వహించారు. మూడు జట్లు తలపడగా విజేతగా క ృష? మోహన్ ఎలెవన్ జట్టు నిలిచింది. నిత్యం ఫోటోగ్రఫీ వ ృత్తిలో బిజీగా ఉండే ఫోటో గ్రాఫర్స్ ఆటవిడుపు కోసం ఇలాంటి స్నేహ పూర్వక ఆటలు ఆడడం వల్ల స్నేహ సంబంధాలు బలంగా ఉంటాయని ..అలాగే ఆరోగ్య పరంగా కూడా మంచిదని అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శి క ృష? మోహన్, పూసులూరి శ్రీనివాస్ అన్నారు. మణుగూరు అసోసియేషన్ జిల్లాకే ఆదర్శంగా ఉండాలని ఇలాంటి క్రీడలు ప్రతీ ఏటా జరుకోవాలని గౌరవ అధ్యక్షులు గాజుల పూర? చందర్ రావు కోరారు.

# యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ఏడాది పూర్తి

### చీకటి కార్తీక్‌కు అభినందనలు తెలిపిన యూత్ కాంగ్రెస్ శ్రేణులు



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా భాధ్యతలు చేపట్టిన ఏడాది కాలంలో జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యవర్గం సహకారంతో పార్టీ అభివ ృద్ధి కోసం చేసిన పనులు సంత ృప్తి ఇచ్చాయని ఐవైసి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ పేర్కొన్నారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా భాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు సహకారంతో యూత్ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జిల్లాలోని అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాక పార్టీ పిలుపు ఇచ్చిన ఆదేశాలను పాటిస్తు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా చీకటి కార్తీక్ బ ృందానికి రాష్ట్ర వ్యాప్తంగా మంచి పేరు వచ్చింది. ఈ విషయమై ఆయన స్పందిస్తు ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ విస్త ృతంగా ప్రచారం చేయడంతో పాటుగా పలువురు యూత్ కాంగ్రెస్ శ్రేణులను సర్పంచ్, వార్డు మెంబర్స్ గా గెలుచుకున్న విషయాన్ని గుర్తు చేసి ఇదే విధంగా రాబోయే కార్పొరేషన్, మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో డీసీసీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న, జిల్లాలోని కాంగ్రెస్ నాయకుల సహకారంతో ముందుకు వెళ్తామన్నారు. జిల్లాలో ఐవైసి ని పూర్తి స్థాయి నియమిండంతో పాటుగా, జిల్లా బాడీలో కొన్ని మార్పులు చేసిన ఈ నూతన సంవత్సరంలో యూత్ కాంగ్రెస్ ను జిల్లాలో పటిష్టం చేస్తానని ఈ సంవత్సర కాలంలో తనకు అన్నీ విధాలుగా అండగ నిలిచిన నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు.

# మండల అధికారులను సన్మానించిన మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు..








**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)–** నూతన సంవత్సరం సందఠరేగా శుక్రవారం మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు తహసిల్దార్ వాణి, మండల అభివ ృద్ధి అధికారి రవీంద్రారెడ్డిని, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సాయి కిషోర్ రెడ్డిని వారి కార్యాలయాలలో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ద్వారకాతిరుమల పుణ్యక్షేత్రంలో వెంకటేశ్వర స్వామి ఆశీస్సులను అందుకొని పూజ చేయించుకున్న శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ క్రమంలోనే తిరుమల వెంకటేశ్వర స్వామి డైరీ లను అందజేశారు. మండల అధికారులు కూడా మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# నీరు లీకేజీ పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు..



**దమ్మపేట, సూర్య(మేజర్న్యూస్)–** గత కొంతకాలంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంటూ నీరు లీకేజీలు అయి మండల ప్రజలు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో శుక్రవారం స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ఆధ్వర్యంలో నీరు లీకేజీ అవుతున్న ప్రదేశాలను గుర్తించి రిపేరులు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. స్టేట్ బ్యాంకు బజారులో అధిక శాతంలో నీరు లీకేజీ అవుతున్న పైపులకు రిపేర్ వర్క్ లను స్వయంగా సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు పర్యవేక్షణలో లీకేజీ అరికట్టే పనులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంబోతు శ్రీను, వార్డు సభ్యులు చాట్ల శ్రీనివాసరావు, లు ఉన్నారు.

# కన్నకూతురినే పొడిచిన తల్లిదండ్రులు

### దమ్మపేట మండలంలో అమానుష ఘటన





**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్) –** దమ్మపేట మండలం కొత్తూరు కాలనీకి చెందిన కుంజా దుర్గారావు అతని భార్య ఇద్దరు రోజు మద్యం తాగి గొడవ పడుతుండటం తో వారిని గొడవ పడొద్దు అని వారించిన కూతురు కుంజా తిరుపతమ్మ(దుర్గ) పై కత్తితో దాడి చేసి పారిపోయ్యారు. ఈ ఘటన గురువారం రాత్రి జరిగితే స్థానికులు శుక్రవారం ఉదయం గమనించి స్థానికులు 108కి కాల్ చేయగ అంబులెన్స్ సిబ్బంది తీవ్రంగా గాయపడి ఉన్న భాదితురాలిని దమ్మపేట ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేశారు .వైద్య సిబ్బంది డాక్టర్ మణిదీప్ నర్సింగ్ఆఫీసర్ కవిత ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యసేవలు నిమిత్తం అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రి కి పంపించడం జరిగింది. ఈ ఘటన లో కుంజా తిరుపతమ్మ (దుర్గ )తీవ్రంగా గాయపడ్డారు.

## యువసేన ఆధ్వర్యంలో మెగా వాలీబాల్ టోర్నమెంట్



కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్) - మండలంలోని తాటిగూడెం గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఈనెల 12 ,13 ,14 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, మహబూబాబాద్ మూడు జిల్లాల స్థాయి వాలీబాల్ క్రీడలను నిర్వహిస్తున్నట్లు క్రీడల నిర్వాహకులు పోలేబోయిన సత్యనారాయణ తెలియజేశారు.దీనిలో భాగంగా శుక్రవారం వాలీబాల్ క్రీడల కరపత్రం స్థానిక ఎస్సై పివి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు ఏజెన్సీ ప్రాంతాల్లో క్రీడలకు కొదవలేదని నేటి యువత చదువులో, క్రీడల్లోనూ ముందు ఉన్నప్పటికీ డ్రగ్స్, గంజాయి,మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని తగిన విధంగా చైతన్యవంతులు కావాలని వారు ఆకాంక్షించారు. ఏజెన్సీ ప్రాంత క్రీడాకారులు జాతీయస్థాయిలోనూ రాణించేలా లక్ష్యం పెట్టుకోవాలని, చదువుల్లోనూ ఉన్నత చదువులు కొనసాగించాలని ఈ క్రీడలు విజయవంతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రీడల నిర్వాహకులు గొగ్గలి కృష్ణ?, కొమరం కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో యూరియా కొరత లేదు

### ఏడిఏ తాతారావు



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- యాసంగి సీజన్లో గుండాల మండలంలో యూరియా కొరత లేదని, ఇప్పటికే ప్రైవేట్ డీలర్స్ ద్వారా 10493 బ్యాగులు, పిఎసిఎస్ ద్వారా 1508 యూరియా బ్యాగులను రైతులకు సరఫరా చేశామని ఏడిఏ తాతారావు తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలోని పిఏసిఎస్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాసంగి వ్యవసాయ సీజన్ దృష్ట్యా పిఏసిఎస్లో 1181 యూరియా బ్యాగులను, ప్రైవేట్ డీలర్స్ వద్ద 890 యూరియా బ్యాగులను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. యూరియా బ్యాగు ఎంఆర్పి ధర రూ 266-50 లని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటరమణ, ఏఈవోలు లెనిన్, బాలరాజు, పిఏసిఎస్ సీఈవో యాకూబ్ పాషా, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్ టియు కార్యాలయంలో “నల్ల” దుస్తులతో నిరసన

### ఉపాధ్యాయ అర్హత పరీక్షకు (టెట్ )హాజరయ్యే ఉపాధ్యాయులకు

### ఆన్ డ్యూటీ,, ప్రయాణ భత్యం అందించాలి

### జిల్లా పిఆర్టీయు అధ్యక్ష కార్యదర్శులు డిమాండ్



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- ఈ నెల 3 తేదీ నుండి జరుగుతున్న ఉపాధ్యాయ అర్హత పరీక్షకు హాజరై ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ తోపాటు ప్రయాణభత్యం అందించాలని జిల్లా పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు డి. వెంకటేశ్వరరావు (డివి) బి. రవి డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం ఆ ఇరువురు నల్ల దుస్తులు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ అసెంబ్లీ సెషన్లో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయిస్తూ తీర్మానం చేసి ,కేంద్రానికి పంపించాలన్నారు.టెట్ పరీక్ష కేంద్రాలు వందల కిలోమీటర్ ల దూరంలో గల ప్రాంతాలను కేటాయించడం పట్ల నల్ల దుస్తులు ధరించి విద్య నగర కార్యాలయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా కొనసాగడానికి “టెట్” ను తప్పనిసరి చేస్తూ సుప్రీం కోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మినహాయింపు కోరుతూ ఇంప్లీడ్ పిటిషన్ వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయిస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని డిమాండ్ చేశారు. టెట్ పరీక్ష కేంద్రాలు దూర ప్రాంతాలకు కేటాయించడం వలన ఉపాధ్యాయులు ప్రయాణ భారం ,ఆర్థిక భారానికి లోనౌతారని పేర్కొన్నారు. కావున ఆన్ డ్యూటీ ,ప్రయాణ భత్యం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## సిపిఐ వందేళ్ల ఉత్సవసభకు ఉప్పెనలా కదలిరావాలి

### ఈనెల 18న ఖమ్మంలో జరగనున్న సభ ప్రజాఉద్యమాలను మరింత ప్రేరణ

### ప్రతిగడప నుంచి సిపిఐ శతాబ్ది ఉత్సావాలను తరలి రావాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

### ఖమ్మం బహిరంగసభ ప్రచార గోడప్రతులను విడుదల చేసిన నాయకులు



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- సిపిఐ శతవసంతాల ముగింపు వేడుకలను పురస్కరించుకొని ఈ నెల 18న జరగనున్న భారీ బహిరంగ సభకు జిల్లా ప్రజలు ఉప్పెనలా కదలిరావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్'లో శుక్రవారం వేడుకలకు సంబంధించిన ప్రచార గోడ ప్రతులను ప్రదర్శించి విడుదల చేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ వందేళ్ల ఉత్సవ సభను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నామని, ఐదు లక్షల మందితో ప్రజా ప్రదర్శన, కళా ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ, అంతర్జాతీయ కమ్యూనిస్టు నాయకత్వం ఈ సభలో పాల్గొంటారని తెలిపారు. బహిరంగ సభ విజయవంతం అయ్యేందుకు ఈ నెల 3 నుంచి 7 వరకు జిల్లా వ్యాపితంగా ప్రచారజాతా చేపట్టబోతున్నట్లు తెలిపారు. సిపిఐ జాతీయ నాయకులు, పార్టీ కంట్రోల్ కమిషన్ కేంద్ర చైర్మన్ డాక్టర్ కె నారాయణ ప్రచారజాతాను చర్లలో ప్రారంభిస్తారని, 7న సుజాతనగర్లో జరిగే జత ముగింపు సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. సిపిఐ వందేళ్ల చరిత్ర ప్రజల పోరాటాలతో ముడిపడి ఉందని, కార్మికులు, రైతులు, పేదల హక్కుల కోసం సాగిన ఉద్యమాలే పార్టీకి అసలైన బలం అని పేర్కొన్నారు. దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా సిపిఐ ఉద్యమం మరింత బలపడేందుకు వందేళ్ల ఉత్సావాలు దోహదపడతాయన్నారు.ఈనెల 18న ఖమ్మంలో జరగనున్న బహిరంగ సభ చారిత్రకంగా నిలవనుందని, సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. వందేళ్ల ఉత్సవాలు కేవలం వేడుకలు కాకుండా భవిష్యత్ పోరాటాలకు దిశానిర్దేశం కావాలని అన్నారు. ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త ఈ సభను జయప్రదం చేయాల్సిన బాధ్యత వహించాలని సూచించారు. సిపిఐ వందేళ్ల ఉత్సవాలు ప్రజా ఉద్యమాలకు నూతన ఉత్సాహం నింపుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జి వీరాస్వామి, దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, భూక్యా శ్రీనివాస్, పట్టణ నాయకులు మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, రాములు, బోయిన విజయ్ కుమార్, సత్యానారాయణాచారి, ధనలక్ష్మి, షాహీన్ మాతంగి లింగయ్య, మల్లయ్య, భూక్యా ధర్మ పాల్గొన్నారు.

## టెట్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య(మేజర్ న్యూస్) - జిల్లాలో నిర్వహించనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్షలు (టెట్) అభ్యర్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న కీలక పరీక్షలుగా, పకడ్బందీగా, పారదర్శకంగా, ఎలాంటి లోపాలకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. ఈ పరీక్షలు కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించబడతాయి కాబట్టి, అన్ని కేంద్రాల్లో కంప్యూటర్లు, సాంకేతిక సదుపాయాలు, ఇంటర్నెట్ కనెక్టివిటీ, పవర్ బ్యాకప్ మొదలైన ఏర్పాట్లు పూర్తిగా సిద్ధం చేయబడ్డాయి అని, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ప్రతి కేంద్రంలో టెక్నికల్ సిబ్బందిని నియమించామని కలెక్టర్ తెలిపారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు గంటన్నర ముందుగానే పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవాలని, పరీక్ష సమయానికి పది నిమిషాలు ముందుగా గేట్లు మూసివేయబడతాయని అనంతరం ఎవరిని అనుమతించబోరని స్పష్టం చేశారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్తో పాటు ప్రభుత్వ గుర్తింపు కార్డు (ఫోటో ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడి మొదలైనవి) తీసుకురావాలి అని నిషితంగా పరిశీలించిన అనంతమే పరీక్షా కేంద్రాల్లోనికి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్లు, కాలిక్యులేటర్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు పూర్తిగా నిషేధించబడ్డాయని, అభ్యర్థులు తమ వెంట తీసుకువచ్చే వ్యక్తిగత సామాగ్రికి తాము పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు ఆన్లైన్ పరీక్ష విధానాన్ని ముందుగానే తెలుసుకోవాలి మరియు పరీక్ష ప్రారంభానికి ముందు సిబ్బంది ప్రశ్నాపత్రం విధానం, సమాధానాలు నమోదు చేసే పద్ధతిని వివరించనున్నారు. పరీక్ష సమయంలో అధికారుల సూచనలు పాటిస్తూ ప్రశాంతంగా పరీక్ష రాయాలని కలెక్టర్ కోరారు. పరీక్ష కేంద్రాల్లో ప్రవేశ సమయాలు ఉదయం సెషన్కి 7.30 గంటల నుండి 8.50 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్కి 12.30 నుండి 1.50 గంటల వరకు ఉంటాయి మరియు ఉదయం సెషన్ అభ్యర్థులను 11.30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ అభ్యర్థులను 4.30 గంటలకు మాత్రమే పరీక్ష పూర్తయిన తర్వాత బయటకు పంపుతారు. అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందుగానే గుర్తించుకోవాలని, పరీక్ష పూర్తయ్యే వరకు ఎవరికీ బయటకు వెళ్ళడానికి అనుమతి ఉండదని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్






కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య(మేజర్ న్యూస్)- జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా శుక్రవారం సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపరిండెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
శనివారం 03 జనవరి 2026

## ఫుడ్ పార్క్ అక్రమాలపై విచారణ




సత్తుపల్లి,సూర్య మేజర్ న్యూస్

సత్తుపల్లి మండలం బుగ్గ పాడు మెగా ఫుడ్ పార్క్‌లో చోటుచేసుకున్న అవినీతి ఆరోపణలపై ప్రజాపక్షంతో పాటు పలు పత్రికల్లో వచ్చిన కథనాలు తీవ్ర చర్చకు దారితీయగా, ప్రభుత్వం స్పందించింది. టీఎస్ఐఐసీ సెక్రటరీ శంశాక్ గోయల్ ఆదేశాల మేరకు సీనియర్ ఇంజినీరింగ్ అధికారి ఎస్ఈఈ నరేందర్ రెడ్డి శుక్రవారం తన బృందంతో ఫుడ్ పార్క్‌ను సందర్శించి క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఫుడ్ పార్క్‌లో నిర్మించిన రోడ్లు, కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు, వీధి లైట్లు, అమ్మోనియా ప్లాంట్, వాటర్ ట్యాంక్ తదితర మౌలిక సదుపాయాలను సుదీర్ఘంగా పరిశీలించారు.



పనుల నాణ్యత, ఖర్చులు, వాస్తవ వినియోగంపై అధికారులు పలు అంశాలను లోతుగా పరిశీలించినట్లు సమాచారం. విచారణ అనంతరం ఎస్ఈఈ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఫుడ్ పార్క్‌లో చేపట్టిన పనులపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని స్పష్టం చేశారు. అవకతవకలు నిర్ధారణైతే చట్టపరమైన చర్యలకు సిఫార్సు చేయడంతో పాటు, ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని రికవరీ చేయాలని రికమండ్ చేస్తామని తెలిపారు. ఈ తనిఖీలో డీఈ స్మరత్ చంద్ర కూడా పాల్గొన్నారు. మెగా ఫుడ్ పార్క్‌పై వచ్చిన ఆరోపణలు నిజమైతే భారీ స్థాయిలో చర్యలు తప్పవన్న సంకేతాలు ఈ విచారణతో స్పష్టమవుతున్నాయని స్థానికంగా చర్చ జరుగుతోంది.

## స్కూల్ బస్ ప్రమాదంపై ఆగ్రహం వ్యక్తం తీసిన రవాణా శాఖ మంత్రి పొన్నం




సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

ఖమ్మం జిల్లా, పెనుబల్లి మండలం గణేష్ పాడు గ్రామ సమీపంలో వివేకానంద స్కూల్ బస్సు బోల్తా పై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విచారం వ్యక్తం చేశారు. ఘటనకు గల కారణాలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో ఫోన్ లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిమితికి మించి స్కూల్ బస్సుల్లో విద్యార్థులను తీసుకెళ్లడం పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదానికి కారణమైన స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గాయపడిన విద్యార్థులకు నాణ్యమైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్ లో జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు.

## ప్రతి రైతుకు యూరియా అందేలా పటిష్ట చర్యలు...

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-రైతులు అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దు
-అందుబాటులో 13 వేల 180 మెట్రిక్ టన్నుల స్టాక్, ఆందోళన అవసరం లేదు
-కొణిజెర్ల, గోపవరం సహకార పరపతి సంఘం కార్యాలయం నందు యూరియా కేంద్రంలో కొనుగోలు ప్రక్రియను పోలీస్ కమీషనర్ తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్



కొణిజెర్ల, జనవరి- 2:సూర్య మేజర్ న్యూస్




సాగు చేస్తున్న ప్రతి రైతుకు యూరియా అందేలా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకున్నదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కొణిజెర్ల మండలం కొణిజెర్ల, గోపవరం సహకార పరపతి సంఘం కార్యాలయం నందు ఏర్పాటు చేసిన యూరియా కేంద్రంలో కొనుగోలు ప్రక్రియను ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో యూరియా కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తూ యూరియా గురించి రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు భరోసా అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం మొత్తం 13 వేల 180 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. మార్క్ ఫెడ్ వద్ద 8822 మెట్రిక్ టన్నులు, ప్యాక్స్ వద్ద 917 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్స్ వద్ద 944 మెట్రిక్ టన్నులు, గతంలో మన దగ్గర ఉన్న స్టాక్ 2495 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. మొక్కజొన్న పండించే ప్రాంతాలలో యూరియా వాడకం అధికంగా ఉంటుంది గనుక అవి అధికంగా సాగు చేసే కొణిజెర్ల, చింతకాని, బోనకల్, ముదిగొండ మండలాల్లో అధికంగా యూరియా సేల్ పాయింట్స్ ఏర్పాటుకు చేశామని, ప్రతి 2000 ఎకరాల సాగు విస్తీర్ణానికి ఒక యూరియా సేల్ పాయింట్ ఉండే విధంగా చర్యలు చేపట్టామని, కొణిజెర్ల మండలంలో ఉన్న 7 సేల్ పాయింట్స్ కు అదనంగా మరో 9 సేల్ పాయింట్ లు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. యూరియా కోసం రైతులు ఏ సమయంలో రావాలో వారికి ముందస్తుగానే సమాచారం అందిస్తూ కూపన్లు కూడా జారీ చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన మేర యూరియా అందుబాటు లో ఉందని తెలిపారు. రైతులు, అధికారులకు సహకరిస్తూ వారు సూచించిన సమయంలో వచ్చి యూరియా తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఒకే రైతు అతని సాగు విస్తీర్ణానికి అవసరమైన దానికంటే అధికంగా యూరియా తీసుకుని వెళ్లకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. రైతులు తమ అవసరాల కోసం మాత్రమే యూరియా తీసుకొని వెళ్లాలని, అధికంగా యూరియా వాడకం వల్ల పంట సైతం దెబ్బ తింటుందని తెలిపారు. భవిష్యత్తులో యూరియా దొరుకుతుందో లేదో అనే అనుమానంతో ప్రస్తుతం అధికంగా కొనుగోలు చేసి స్టోర్ చేసుకుంటే యూరియా యొక్క నాణ్యత దెబ్బ తిని పంట నష్టం వచ్చే అవకాశం ఉందని, రైతులు ఎవరు ప్రస్తుత అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దని రైతులకు కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ ఎం. అపూర్వ, ఏ డి ఏ కరుణశ్రీ, మండల వ్యవసాయ అధికారి బాలాజీ, కొనిజర్ల మండల తహసీల్దార్ అరుణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యాలయాలలో ఉద్యోగులకు మెరుగైన వసతులు ఏర్పాటు చేయాలి..

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-ప్రభుత్వ కార్యాలయాల మరమ్మత్తులు, సౌకర్యాలపై ప్రతిపాదనలు సమర్పించాలి, -పర్యాటకుల సౌకర్యార్థం హరిత హెూటల్ నిర్మాణానికి అనువైన స్థలం సేకరించాలి
-జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల పరిస్థితులపై క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం (సూర్య బ్యూరో):






ప్రజా సేవలలో నాణ్యత పెంచే దిశగా ప్రభుత్వ కార్యాలయ మరమ్మత్తులు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం సందర్శించారు. బస్ డిపో రోడ్‌లోని డిఆర్డీఏ భవనం, ఆర్ అండ్ బీ ఇంజనీరింగ్ కార్యాలయం, బాల రక్షా భవనం, గిరిజన భవనం, ఆర్ అండ్ బీ గెస్ట్ హౌజ్‌తో పాటు పలు ప్రభుత్వ శాఖల కార్యాలయాలను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి కలెక్టర్ ప్రస్తుత పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. కార్యాలయాల్లో ఉద్యోగులు, సిబ్బందితో కలెక్టర్ నేరుగా మాట్లాడి మౌలిక వసతులు, పని వాతావరణం, సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ భవనాల స్థితిగతులు, మరమ్మత్తుల అవసరం, విద్యుత్, నీటి సౌకర్యాలు, పారిశుధ్యం, ఫర్నిచర్ వంటి అంశాలపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బందికి కార్యాలయంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయ భవనాల మరమ్మత్తులు, అవసరమైన మౌలిక వసతుల కల్పనపై శాఖల వారీగా సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి తక్షణమే సమర్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గిరిజన భవనం, ఆర్ అండ్ బీ గెస్ట్ హౌజ్‌ల ప్రస్తుత పరిస్థితులను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టి భవనాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే ఉద్యోగులకు అనుకూలమైన కార్యాలయ వాతావరణం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. అనంతరం జిల్లాలో పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకుల సౌకర్యార్థం మెరుగైన విడిది, భోజనం, వసతి కోసం నూతనంగా నిర్మించనున్న హరిత హెూటల్ కు అనువైన ప్రదేశం, కావాలసిన స్థలం సేకరణకు ఖమ్మం కేంద్రంలో ఎన్ఎస్పీ క్యాంప్ తో పాటు పలు ప్రాంతాల ప్రభుత్వ భూములను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టి పెట్టుకొని ప్రజలకు అనుగుణంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను సేకరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, సర్వేయర్లు నాగేశ్వరరావు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# మా ఉద్యమంలో సమాజం కలిసి రావాలి..

-టి. సంతోష్ చక్రవర్తి, జిల్లా అధ్యక్షులు, టిడబ్ల్యూజేఎఫ్
-జర్నలిస్టుల నివాస హక్కు కోసం ఖమ్మంలో టిడబ్ల్యుజెఎఫ్ మోటార్ సైకిల్ ర్యాలీ..
-జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి బర్త్ డే సందర్భంగా అన్నం సేవ ఫౌండేషన్ లో పండ్లు పంపిణీ.





ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టుల ఇండ్ల సాధన లక్ష్యంగా సమాజం జర్నలిస్టులకు తోడుగా కలిసి రావాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్- హెచ్ 2843) ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి పిలుపు నిచ్చారు. శుక్రవారం టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి, అన్నం సేవా ఫౌండేషన్ లో అనాధ, అభాగ్యులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ సమాజం జర్నలిస్టులకు తోడుగా నిలబడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేవలం సానుభూతిగా మాత్రమే కాదని, అది సమాజ స్వీయరక్షణ కోసం అని అన్నారు. ప్రజాస్వామ్యంలో సత్యాన్ని వెలికి తీయడం, అన్యాయాన్ని ప్రశ్నించడం, పాలకులకు బాధ్యతను గుర్తుచేయడమే జర్నలిస్టుల ప్రధాన కర్తవ్యమని సంతోష్ చక్రవర్తి ఉద్ఘాటించారు. అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులు ఉండటానికి గూడు లేక, అద్దె ఇళ్ళలో సతమతమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ భవిష్యత్తుపై అనిశ్చితితో బతికితే సమాజానికి న్యాయం చేసే శక్తి క్రమంగా బలహీన మవుతుందన్నారు.జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పోరాటం వ్యక్తిగత అంశం కోసం సాగుతున్న ఉద్యమం కాదని, సమాజానికి నిజమైన స్వరం నిరంతరం కొనసాగేందుకు సాగే న్యాయపోరాటమని సంతోష్ చక్రవర్తి పేర్కొన్నారు. అందుకే ఈ పోరాటానికి సమాజం మొత్తం మద్దతుగా నిలబడి తమ ఉద్యమానికి సంఘీభావం ప్రకటించాలని ఆయన కోరారు. ప్రజలకు%--% ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరించే జర్నలిస్టుల చిరకాల కోరిక నివాసయోగ్యమైన ఇంటి స్థలం మాత్రమేనని, ఆ హక్కు సాధించే వరకు వెనుకడుగు ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో అర్హులైన 325కి పైగా జర్నలిస్టు కుటుంబాలకు గూడు దక్కే వరకూ ప్రభుత్వాన్ని నిత్యం ప్రశ్నిస్తూ, రాజీలేని న్యాయపోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఇండ్ల స్టలాల సాధనకోసం కార్యాచరణ ప్రారంభిస్తున్నట్లు సంతోష్ చక్రవర్తి తెలిపారు. జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ పేరుతో కేటాయించిన 23.02 ఎకరాల భూమిని ఎలాంటి స్వార్థం, పక్షపాతం



లేకుండా జర్నలిస్టులకు అప్పగించాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన 325 మందికి పైగా జర్నలిస్టులకు హామీ, జీవో మేరకు 200 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించడం ప్రభుత్వ బాధ్యతేనని స్పష్టం చేశారు. ఇది వ్యక్తిగత స్వార్థం కోసం చేసే పోరాటం కాదని, జర్నలిస్టు కుటుంబాల భవిష్యత్తు కోసం సాగే సమిష్టి న్యాయ ఉద్యమమని ఆయన పునరుద్ఘాటించారు. రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఉద్యోగ సంఘాలు, మేధావులు, ప్రజల మద్దతుతో ఈ పోరాటాన్ని మరింత ఉద ృతం చేస్తామని ప్రకటించారు. కొంతమంది దూరంగా ఉన్నా, అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టు నిస్సంకోచంగా ఈ న్యాయపోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల ఐక్యతే మా బలమని, న్యాయపోరాటమే తన లక్ష్యమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి నానబాల రామక ృష?, కోశాధికారి అర్వపల్లి నగేష్, ఉపాధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, లీగల్ అడ్వైజర్ పసుపులేటి శ్రీనివాసరావు, అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, సుధాగాని కరుణాకర్, కప్పల మధు గౌడ్, కందరపోయిన నాగక ృష?, వంగ పుంగమ గౌడ్, కొండల్, ఎలుగోటి వెంకట్, కరాటే వేణు, నాయిని స్వాతి, రాంబాబు, తుమ్మలపల్లి శ్రీనివాస్, షేక్ సోందుమియా, మల్లెల శిల్ప, కుంభం రవికుమార్, రమేష్, గంటేల కుమార్, మందాడపు మనోహర్, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ కార్యాలయాన్ని పరిశీలించిన పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులు



మధిర, సూర్య మేజర్ న్యూస్,

మధిర పట్టణ అభివ ృద్ధిలో భాగంగా ఏర్పాటైన పట్టణాభివ ృద్ధి కమిటీ శుక్రవారం ఖమ్మం ఎక్సైజ్ ఏసి గణేష్, మధిర ఎక్సైజ్ సీఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో మధిర నడవడ్డు లో అసంపూర్తి నిర్మాణంలో ఉన్న ఎక్సైజ్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణ అభివ ృద్ధి కమిటీ సభ్యులు మిరియాల వెంకటరమణ గుప్త, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మిగిలి ఉన్న ఎక్సైజ్ కార్యాలయం నిర్మాణ పనులను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ద ృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పూర్తి చేసి త్వరలో నూతన ఎక్సైజ్ భవన ప్రారంభానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా



ఆర్ -బి డిఇ మరియు మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఎక్సైజ్ కార్యాలయ నిర్మాణ పనులు త్వరితగతంగా పూర్తి చేయడానికి తమ వంతు క ృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పారుపల్లి విజయకుమార్, తన్నీరు రామక ృష?,మున్సిపల్ డి ఈ ఆర్ - బి మునిసిపల్ ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కోడి పందేల స్థావరంపై పోలీసుల దాడి

-ఎనిమిది మంది అరెస్ట్

తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-

మండల పరిధిలోని పాత పినపాక గ్రామంలో నిర్వహిస్తున్న కోడిపందేల స్థావరము పై స్థానిక ఎస్సై ఎన్.వెంకటకృష? ఆధ్వర్యంలో పోలీసులు శు క్రవారం దాడులు చేశారు.ఈ దాడుల్లో ఎనిమిది మందినీ అరెస్టు



చేసి,వారి వద్ద నుంచి రెండు పందెం కోళ్ళు,1500 రూపాయల నగదు,ఐదు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సర్పంచ్ రాందాస్ ను పరామర్శించిన వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్



సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగర్తేణిటకారేపల్లి జనవరి 2/1/2026ఊ సింగరేణి మండల పరిధిలోని సూర్యతండా గ్రామ సర్పంచ్ బానోత్ రాందాస్ ను వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ శుక్రవారం పరామర్శించారు. ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నా వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా స్థానిక నాయకులతో ఆప్యాయంగా పలకరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో వారి వెంట మండల మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మండల నాయకులు అజ్మీర వీరన్న, వార్డు సభ్యులు చందవత్ హరిదాస్, నాయకులు భూక్య రాంకిషోర్, జర్పుల ప్రసాద్, గుగులోత్ హారు, భూక్య రాములు, బాణోత్ కోటియా తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ అధికారులు ఏఎన్ఎంలు కార్యదర్శులు సర్పంచ్ ఉప సర్పంచ్లను ఘనంగా సన్మానించారు..






సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణిటకారేపల్లి జనవరి 2 ఊమండల పరిధిలోని పాత కమలాపురం,గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ కి పంచాయతీ కార్యదర్శి పాత కమలాపురం అంగన్ వాడి టీచర్స్ ఎంఎల్ హెచ్పి డాక్టర్ ఏఎన్ఎం ఆశ వర్కర్ లు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తేజావత్ బాబురావు ఉప సర్పంచ్ బానోత్ స్వాతి వార్డు మెంబర్స్ బానోత్ విజయ బానోత్ రాంబాబు పంచాయతీ కార్యదర్శి హట్కర్ పార్వతి ఏఎన్ఎం ఊ కె విజయ ఎం.ఎల్.హెచ్.పి తేజశ్రీ ఎడబ్ల్యూటి మేడం అనసూర్య ఆదమ్మ వినోద రాధా ఆశ వర్కర్లు రమాదేవి హైమావతి మారోని కమిలి గ్రామ పెద్దలు మాజీ ఎంపీటీసీ ఎంపీటీసీల మండల అధ్యక్షుడు ధారావత్ పాండ్యా నాయక్ మాజీ రైతు బంధు కన్వీనర్ మండల గుగులోత్ శ్రీనివాస్ కాటిని రామారావు కొత్త అచ్చయ్య కొడిమళ్ల హనుమంతు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# సర్వస్వం అగ్నికి ఆహుతి

- షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం.
-రోడ్డును పడ్డ రెండు కుటుంబాలు.
- ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు









పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

సర్వస్వం మంటల్లో కాలి బూడిదై రెండు కుటుంబాలు రోడ్డున పడ్డాయి. షార్ట్ సర్క్యూటై ఇల్లు మొత్తం అగ్నికి ఆహుతై కట్టు బట్టలతో రోడ్డుపై నిలుచున్న రెండు కుటుంబాలు దీనస్థితిని పలువురిని కలిసివేసింది. అగ్ని ప్రమాదం జరిగి ఇల్లు అగ్నికి ఆహుత అయిన ఘటన పెనుబల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఇంట్లో మనుషులు ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పి ఆస్తి నష్టం సంభవించింది. వివరాల్లోకి వెళితే పెనుబల్లి మండల కేంద్రంలో నివాసముంటున్న పానేం ప్రకాష్, వెంకటేశ్వరావులు అన్నదమ్ములు ఒకే ఇంటిలో నివాసం ఉంటున్నారు. కూలి పనుల నిమిత్తం సభ్యులు బయటికి వెళ్లిన సమయంలో షార్ట్ సర్క్యూటై రిఫ్రిజిరేటర్ పేలిపోయి ఇల్లు మొత్తం మంటల వ్యాపించాయి. ఇంట్లో ఉన్న బీరువాలు, మంచాలు, టీవీలు, బట్టలు, బీరువాలో ఉన్న ఇతర సామాగ్రి, డబ్బులు సమస్తం మంటల్లో కాలి బుడిదే మిగిలింది. ఇంటిలో రెండు గ్యాస్ సిలిండర్లు ఉన్నాయి. గ్యాస్ సిలిండర్లు పేలినట్లయితే ప్రమాద తీవ్రత మరింత ఎక్కువగా ఉండేది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలేని చేరుకొని మంటలని అదుపులోకి తెచ్చి ప్రమాద తీవ్రతను తగ్గించారు. అగ్ని ప్రమాద సమయంలో కుటుంబ పెద్దలు పనికి వెల్లగా వారి నలుగురు పిల్లలు స్కూల్ కి వెళ్లడంతో ప్రాణాపాయం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ అగ్ని ప్రమాద ఘటనలో ఇంటిలోని వస్తు సామగ్రి సుమారు 5 లక్షల పైగా ఆస్తి నష్టం వాటిల్లి చేతిలో నయా పైసా లేకుండా కట్టు బట్టలతో ఆ కుటుంబాలు రోడ్డుపైకి వచ్చాయి. ఈ ఘటనతో వారి పరిస్థితికి వియ్యం బంజర్ పెనుబల్లి గ్రామ ప్రజలు చలించి పోయారు. ఎవరికి వారు తోచిన సహాయం ఆ కుటుంబానికి అందించారు. కొందరు బట్టలు, కొందరు బియ్యం, నగదు, నిత్యవసర వస్తువుల సహాయ సహకారాలు అందించారు. గ్రామం మొత్తం ఆ కుటుంబానికి ఆసరాగా నిలబడి అండగా మేమున్నామంటూ మానవత్వాన్ని సాటారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్,

మండల పరిధిలోని జమలాపురం గ్రామంలోని ఎస్సి కాలనీలో నిరుపేద వృద్ధ మహిళ నకిరికంటి కమలమ్మ (80) శుక్రవారం మృతించింది.మృతురాలు నిరుపేద కావడంతో విషయం తెలుసున్న గ్రామ సర్పంచ్ తుళ్లూరు నిర్మల కుమారి,కేఎన్ఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరు. కోటేశ్వరరావు తమ కెఎన్ఆర్ ఫౌండేషన్ ద్వారా 10 వేలు ఆర్థిక సాయాన్ని అంత్యక్రియలు నిమిత్తం మృతురాలు కుమారుడు నాగయ్యకు అందజేశారు.దయగుణం ఉన్న కోటేశ్వరరావు- నిర్మల కుమారి దంపతులు జమలాపురం గ్రామస్తులు కావడం గ్రామస్తుల అదృష్టమని, పదవి లేనప్పుడు కూడా ఆ దంపతులు పేద ప్రజల అవసరాలను గుర్తించి సహాయం చేశారని కాలనీవాసులు కొనియాడారు.ఉప సర్పంచ్ చట్టు పార్వతి,వార్డు సభ్యులు కందుకూరి రవికుమార్,గద్దల స్వాతి,మాజీ జెడ్పిటిసి అంకశాల శ్రీనివాసరావు, ముల్లంగి లాజరు, నన్నపనేని రామారావు, ముల్లంగి గాబ్రియేలు, బూసిపోగు జీవరత్నం, గద్దల రాబట్టు,గద్దల జమలయ్య,గద్దల రాజశేఖర్ ల సమక్షంలో ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కాలనీ సంఘం పెద్దలు, సంఘ సభ్యులు,కాలనీవాసులు తదితరులున్నారు.

## 48డివిజన్ పరిధిలోని పద్మావతి నగర్ వాసి దండు నరసింహ

### మరియు 47 డివిజన్ బొక్కల గడ్డ ప్రాంత స్థిర నివాసితుడు మెటే రాములమ్మ మృతి చెందారు మృతి పట్ల దిగ్రారేతి వ్యక్తం చేసిన ..తోట





ఖమ్మం టౌన్ సూర్య న్యూస్

48 డివిజన్ పరిధిలోని పద్మావతి నగర్ వాసి దండు నరసింహ మరియు 47 డివిజన్ బొక్కల గడ్డ వాసి ప్రాంత స్థిర నివాసితుడు మెటే రాములమ్మ మృతి చెందారు. వారి మృతి వార్త తెలిసిన వెంటనే డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ గా మరియు జిల్లా టిఆర్ఎస్ లినాయకులుగా తోట రామారావు వారి ఇంటికి వెళ్లి కుటుంబ పోషణకు దిక్కును కోల్పోయామని ఆ భార్య, పిల్లలు రోదిస్తున్న విషాదకరమైన సంఘటన చూసి చలించి కన్నీటితో వారిని ఓదారుస్తూ ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని కలిపించి మా కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు మీకు ఎల్లప్పుడూ ఉంటాయని ఓదారుస్తూ ధైర్యాన్నిచ్చిమృతుని పార్థివ దేహం పై పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించి, పాడే కూడా మోసినారు తదనంతరం ఆ కుటుంబ సభ్యులకు మానవతా దృక్పథంతో దహన సంస్కరణ నిమిత్తం ఒక్కొక్క కుటుంబానికి10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. నివాళులర్పించిన వారిలో తోట రమేష్, వంగాల వెంకట్, చేతి కృష?, బాబా, కిషన్ నాయక్, రావుల నరసింహారావు గుత్తి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు కొరతలేదు.. రైతుల్లో అందోళ్న వద్దు

### -సొసైటీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ అనుదీఫ్



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)

ఎరువులు పంపిణీ కేంద్రమైన సొసైటీ కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. యూరియా స్టాకు వివరాలను సీఈఓ వెంకటేశ్వర్లు ఏవో బాలాజీని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తనిఖీ చేసిన కలెక్టర్ ఈ సందరరేగా మాట్లాడుతూ రైతులు ఎవరూ అధోరపడద్దని యూరియా సమృద్ధిగా ఉందని తెలిపారు.

రవి సీజన్లో సాగు చేసే మొక్కజొన్న, దాల్వాయి పంటలకు సరిపడా యూరియా పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని యూరియా పంపిణీ విషయంలో వ్యవసాయ శాఖ అధికారులతో పాటు జిపిఓలు,పంచాయతీ సిబ్బంది రైతులకు సహకరించి పంపిణీ కార్యక్రమం చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట సి పి సునీల్ దత్, ఏడిఏ,ఏ ఈ ఓ లు సరిత ,శ్రీకన్య ఉన్నారు.

## ప్రధాన కార్యదర్శి మరియు కోశాధికారులను అభినందించి, శుభాకాంక్షలు తెలియపరచిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు

### -వాలబోయిన వెంకటేశ్వర్లు , నూతనంగా ఎన్నికైన ఖమ్మం నగర కార్పెంటర్స్ అసోసియేషన్ నగర అధ్యక్షులు,





ఖమ్మం టౌన్ సూర్య న్యూస్

స్థానిక 58వ డివిజన్, బీసీ కాలనీ వాస్తవ్యులు ఇటీవల కాలంలో ఖమ్మం నగర కార్పెంటర్స్ అసోసియేషన్ నగర అధ్యక్షులుగా పాలడుగు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా పాలకి వెంకటాచారి మరియు కోశాధికారిగా రామడుగు శివ నాగేశ్వరరావు నియమితులై పదవి బాధ్యతల స్వీకరించిన వేళ వారిని ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించి, శుభాకాంక్షలు తెలియపరచిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు గారు. పాల్గొన్న విశ్వకర్మ ఐక్యవేదిక 58వ డివిజన్ అధ్యక్షులు కందుకూరి వెంకటేశ్వర్లు, కన్నెకంటి రామాచారి, కందుకూరి శంకర్, పాలడుగు మురళి నగేష్, షేక్ కరీంసా, ముక్కెర మహేష్, పాలడుగు కనుక చారి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ సవల్ల నాగేశ్వరరావుకి ఘన సన్మానం

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మండల పరిధిలోని చిన్న గోపతి గ్రామానికి చెందిన నూతన సర్పంచ్ సవల్ల నాగేశ్వరరావు నీ అర్జున కాలనీ సంబంచిన యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. యూత్ కాంగ్రెస్ లీడర్ జిల్లా మహేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ఈ సన్మాన కార్యక్రమానికి గ్రామ పెద్దలు సొసైటీ డైరెక్టర్ పొట్లపల్లి శ్రీనివాసరావు,మాజీ సర్పంచులు సవళ్ల ముత్తయ్య, జిల్లా మహేష్, సామాజిక సేవ కార్యకర్త పగడాల నగేష్ హాజరై రెండో వార్డ్ మెంబర్ జిల్లా సునీత, నాలుగో వార్డ్ మెంబర్ బండారు వీరభద్రంన్ని శాలువులు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన సంవత్సర సందరరేగా యూత్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ నాగేశ్వరావు చేతుల మీదగా పంపిణీ చేశారు. అనంతరం చిన్న పిల్లలతో ఆటపాట డ్యాన్స్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందరరేగా సర్పంచ్ నాగేశ్వరావు, సొసైటీ డైరెక్టర్ పొట్లపల్లి శ్రీనివాసరావు, పలువురు వక్తలు మాట్లాడుతూ కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. హరిజన కాలనీ కుటుంబాలు చాలా ఎనకబడి ఉన్నారని సామాజిక అర్థిక రంగా లలో కాకుండా విద్యలో కూడా కాలనీవాసులు చాలా వెనుకబడి ఉన్నారని భారత



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతికి చెందిన మీరు వారి అడుగుజాడల్లో నడిచి అందుపుచ్చుకోవాలని,యువత భవిష్యత్తు మార్గాలు ఎంచుకోవాల వారు సూచించారు.యువత అసాం ఘిక కార్యక్రమాలకు చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉన్నతమైన ఆలోచనలతో నడవాలని,ఒక సామాన్య వ్యక్తి ఉన్నతమైన స్థితికి చేరాలంటే అది కేవలం విద్య తో మాత్రమే అది సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చన కాలనీ కుల పెద్ద తడిక మల్ల కాటయ్య,వెంకన్న, బండారు కృష, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పిల్లలకు ఏకరూప దుస్తులు పంపిణీ...

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

ప్రైవేట్ నర్సరీ పాఠశాలలకు ధీటుగా అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేసి ప్రీ-ప్రైమరీ విద్యను అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కూసుమంచి సర్పంచ్ కొండా కృష?వేణి,ఉప సర్పంచ్ చెన్ను వెంకటరమణ అన్నారు.మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం 3 నుండి 6 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు తెలంగాణ ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ పిల్లల మధ్య సమానత్వాన్ని తీసుకురావడం కోసమే ఏక రూప దుస్తులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.అనంతరం నూతన సంవత్సరం కేక్ ను కట్ చేసి పిల్లలకి మిఠాయిలు పంచి పెట్టారు. గత సంవత్సర కాలంగా అంగన్వాడీ,ప్రాథమిక పాఠశాల పిల్లలకు సుమారుగా ముప్పై వేల రూపాయలు సొంత నిధులతో మినరల్ వాటర్ ను సరఫరా చేస్తున్న ఉప సర్పంచ్ వెంకటరమణను అభినందించారు.తుదపరిసర్పంచ్,ఉప సర్పంచ్ లని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో



సిడిపిఓ కవిత,సూపర్ వైజర్ సువర్చల,అంగన్వాడీ టీచర్లు బుర్ర పద్మ, సంద్ర పుష్పలత,ఆళ్లగడప వరలక్ష్మి,వార్డు సభ్యులు అర్వపల్లి ఉపేందర్ గౌడ్,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అంగిరేకుల శ్రీరాములు, విజయలక్ష్మి,తల్లితండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్. జీవి మురళికి న్యూ ఇయర్ శుభాకాంక్షలు...

## దాసరి శ్రీను తెలంగాణ ఉద్యమ నాయకులు



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం పట్టణ ప్రముఖ డాక్టర్ జి వి మురళి తెలంగాణ హాస్పిటల్ న్యూరో సర్జన్ వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ఉద్యమకారుడు దాసరి శ్రీను, ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర నాయకులు జై భీమ్ నారమళ్ళ వెంకన్న, బిందె రమేష్, సోషల్ మీడియా పాగ యోనా తదితరులు పాల్గొని డాక్టర్ జి వి మురళికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు

# జూబ్లీ క్లబ్ సెక్రటరీ కి ఘన సన్మానం

## - మోత్కూరి నాగేశ్వరరావు

### - సాయి ప్రభాత్ నగర్ ప్రముఖులు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

జూబ్లీ క్లబ్ సెక్రెటరీ కి ఘన సన్మానం చేసిన సాయి ప్రభాత్ నగర్ ముఖ్య నేతలు. మోతుకూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ జూబ్లీ క్లబ్ ప్యానెల్ ఉన్న అందర్నీ కలుపుకొని పోయి జూబ్లీ క్లబ్ అభివృద్ధి కి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. శాలువా, దండ వేసి మోత్కూరి నాగేశ్వరావుని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం ముఖ్య నేతలు వజ్జ శ్రీనివాసరావు, నవీన్, రాయల శ్రీనివాసరావు, కొంకా స్వరూప్ చౌదరి పాల్గొన్నారు.

# తన సొంత పంచాయితీ గణేశ్ పాడు వద్ద స్కూల్ బస్ ప్రమాదం..

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



వెంటనే స్పందించి ఊర్లోని నాయకులని అప్రమత్తం చేసిన చింతనిప్పు కృష చైతన్య వెంటనే సహాయక చర్యలు చేసిన గ్రామస్థులు.క్షతగాత్రులని హాస్పిటల్ కి తరలించేలా చర్యలు.భగవంతుడి దయ వల్ల పెను ప్రమాదం నుండి బయట పడిన చిన్నారులు.భాదిత కుటుంబాలకి భరోసా.అండగా ఉండటమని హామీ.

# మద్యం సేవించి వాహనాలు నడుపుతూ.. పట్టుబడిన 250 మందిపై కేసులు: ట్రాఫిక్ ఏసీపీ

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



నూతన సంవత్సరం సందరరేగా బుధ, గురు, రెండు రోజుల్లో నగర పరిధిలో ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని, నగరంలో మద్యం సేవించి వాహనాలు నడిపి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన 76 మంది వాహనదా రులతో పాటు కమిషనరేట్ వ్యాప్తంగా 250 మందిపై కేసులు నమోదు అయినట్లు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై ట్రాఫిక్ పోలీసులు ఆకస్మికంగా రోడ్లపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ....మద్యం మత్తులో పట్టుబడిన వారిపై న్యాయస్థానాల్లో ఛార్జ్‌షీట్‌లు దాఖలు చేస్తున్నారని, ఈ నేపథ్యంలో ఇటీవల మద్యం సేవిస్తూ తనిఖీల్లో పట్టుబడిన వారికి శిక్ష విధించడంతో పాటు మరికొందరి రెండు వేల నుండి మూడు వేల వరకు జరిమానా విధించారని తెలిపారు.

# హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కానిస్టేబుళ్లను అభిందించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన 2012 బ్యాచ్ ఏఆర్ కానిస్టేబుళ్లు టి.రాము, టి. రవి ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి అభినందించారు.



నూతన సంవత్సరం పురస్కరించుకుని రీజనల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ రామోజీ రమేష్, జోనల్ ఇన్స్పెక్టర్లు సిహెచ్. శ్రీనివాసరావు, ఏ. వెంకటేశ్వరరావు, కొత్తగూడెం జోన్ జడ్ ఎస్ఐ హరిసింగ్, హెడ్ కానిస్టేబుళ్లు విజయ్, మేడిశెట్టి శ్రీనివాసరావు లు కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇటీవల కొత్తగూడెం క్లబ్ ఆవరణలో ఆ యూనియన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పిఈటిఏ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్ట శంకరయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లాలోని వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సమక్షంలో సమావేశాన్ని గౌరవప్రదంగా నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న సభ్యుల ఏకగ్రీవ ఆమోదంతో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం కార్యవర్గాన్ని రెండు సంవత్సరాలు పొడిగించి ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. పేర్కొనబడిన వారిని ఏకగ్రీవంగా తీర్మానం చేసి కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కమిటీ అధ్యక్షుడిగా సున్నం బాలక ృష?, వైస్ ప్రెసిడెంట్‌గా కొమరం వెంకటనారాయణ, టీ మల్లేష్, పి.రాంబాబు, ఎం.జనార్దన్, పి వెంకట రమణ, ఎన్నికయ్యారు. అలాగే సాధారణ కార్యదర్శిగా కురుసం రామనాథం, జాయింట్ సెక్రటరీలుగా సిహెచ్. యుగంధర్, ఎస్.నాగేశ్వరరావు, బి.హరిక ృష?, పి దశమి బాబు, పి. ప్రసాద్, ఏ క ృష?, కోశాధికారిగా బి గోపాల్ రావులు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా బి.మోతిలాల్, ఎస్.రాంబాబు, కే.వెంకటేశ్వర్లు, కే. రాంబాబు, కే.చిన్న బాబురావు, వై.మదన్మోహన్, డిరవి,ఎం. రాంబాబు, ఎన్. బాబురావు, ఎస్. వీరభద్రం, ఎం. రాము, ఎం. రాకేష్ లు ఎన్నికయ్యారు. అలాగే మహిళా ప్రతినిధులుగా పి.శిరోమణి, కే.నాగేంద్రమ్మ, కే.రాములమ్మ, కే.నాగలక్ష్మి, వి.సీతాదేవి, వి.ప్రత్యూష, కే.నాగమణి, కే.కుమారి, బి. బాపనమ్మ, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా సంఘం నాయకులు ప్రకటించారు.

# నిర్దేశిత ధరలకే ఎరువులు విక్రయించాలి'



**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) -** టేకులపల్లి పీఏసీఎస్ కార్యాలయాన్ని జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు శుక్రవారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ సాగు సీజన్ ద ృష్ట్యా రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. పీఏసిఎస్ పరిధిలోని గోదాములను ఉదయం 6 గంటలకే తెరిచి రైతులకు పంపిణీ చేయాలన్నారు. టేకులపల్లి మండల కేంద్రంలో రెండు ఎరువుల దుకాణాల్లో యూరియా అందుబాటులో ఉందని, ప్రభుత్వం నిర?యించిన ధరలకు అమ్మాలన్నారు. జిల్లావ్యాప్తంగా 406 కేంద్రాల ద్వారా ఎరువులు సరఫరా చేస్తున్నామని, ఎవరైనా నిరీ?త ధర కంటే ఎక్కువకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పీఏసిఎస్ కేంద్రాల పరిధిలోని గోదాముల వద్ద రైతులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అక్కడున్న రైతులతో జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఇల్లందు ఏడీఏ లాల్ చంద్, టేకులపల్లి వ్యవసాధికారి అన్నపూర?, పీఏసిఎస్ సిఈఓ పొన్నోజు ప్రేమాచారి, సిబ్బంది పాల్గొన్నారు.

# భారత్ వంట గ్యాస్ వాడకం పై అవగాహన సదస్సు..

### ఈ కేవైసీ చేయించుకుంటేనే గ్యాస్ సరఫరా..





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని నల్లి వారి గూడెం గ్రామంలో భారత్ వంట గ్యాస్ వాడకంపై శ్రీ సాయి భారత్ గ్యాస్ ఏజెన్సీ సరఫరా బాధ్యులు మేకల ఉపేంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం ఆగ అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ పొందాలంటే ఓటిపి తప్పనిసరిగా తెలపాలని లేని పక్షంలో గ్యాస్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. ఈ క్రమంలోనే వంట గదిలో వినియోగదారులు గ్యాస్ వాడకంపై తీసుకోవలసిన జాగ్రత్తలు పై సూచనలు చేశారు ప్రతి ఒక్కరూ ఐదు సంవత్సరాలకు ఒకసారి భారత్ గ్యాస్ వారు సూచించిన సురక్ష పైపులను వాడాలని సూచించారు. వినియోగదారులకు అసౌకర్యం కలగకుండా అశ్వరావుపేట శ్రీ సాయి భారత్ గ్యాస్ యాజమాన్యం వారు నిత్యం గ్రామాలలో గ్యాస్ ను సరఫరా చేయటం జరుగుతుందన్నారు. గ్యాస్ వినియోగదారుల ఆధార్ కార్డు లింక్ చేసి బయోమెట్రిక్ ధ్రువీకరణ చేయాల్సి ఉంటుందన్నారు. బయోమెట్రిక్ చేయకపోవడం వలన రానున్న రోజులలో గ్యాస్ సరఫరా నిలిపివేయబడుతుందని హెచ్చరించారు. ఈ కేవైసీ బయోమెట్రిక్ లు పెండింగ్లో ఉన్న వినియోగదారులు వెంటనే భారత్ గ్యాస్ కార్యాలయానికి వెళ్లి ఈ కేవైసీ చేయించుకోవాలని కోరారు. ఈ దిశలోనే గ్యాస్ బుక్ చేయించుకోవలసిన వినియోగదారులు మీ మొబైల్ ఫోన్ నుండి 7710955555 నెంబర్ కు మిస్ కాల్ ఇవ్వాలని గ్యాస్ బుక్ చేసిన వెంటనే డెలివరీ కోడ్ సంబంధిత వినియోగదారులకు ఓటిపి వస్తుందని దానిని డెలివరీ బోయ్‌కి తెలియపరచాలని కోరారు. తెలిపిన నియమ నిబంధనలు ప్రతి ఒక్క వినియోగదారుడు పాటించి భారత్ గ్యాస్ వారి సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ అవగాహన సదస్సు కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు వినియోగదారులు పాల్గొన్నారు.

# కొట్టి తారమ్మకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

### కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపిన తూము చౌదరి, పూనెం శ్రీనివాస్



**లక్ష్మీదేవి పల్లి,సూర్య(మేజర్ న్యూస్)-** లక్ష్మీదేవిపల్లిమండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి.వెంకటేశ్వరావు మాత ృమూర్తి స్వర్గీయ కొట్టి.తారమ్మ దశదినకర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి పాల్గొని నివాళులర్పించారు.శుక్రవారం జరిగిన ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదబాబు,పూనెం శ్రీనివాస్, మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ. గౌస్ పాషా, వేపలగడ్డ సర్పంచ్ సేవ, కలసాని సంపత్ మేస్త్రి, హఫీజ్ మేస్త్రి, తాటి సర్వయ్య, భూక్యా అనంతరాములు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గోదాదేవికి సారే సమర్పణ...





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రీ హరిహర క్షేత్ర మహిళా భక్తులు గోదాదేవి అమ్మవారికి వైభవంగా సారే ను సమర్పించారు. శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయం నుండి సారెను ఆలయ పాలక మండలి చైర్మన్ మల్లెల నరసింహారావు దంపతులు, సర్పంచ్ లాకావత్ లక్ష్మి, ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ, మహిళా భక్తులతో కలిసి గ్రామంలో నడుచుకుంటూ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఉన్న గోదాదేవికి అందజేశారు. ఈ సందరేగా ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు గోదా అమ్మవారి ఉత్సవమూర్తికి ప్రత్యేక పూజలు చేసి సారేలో ఉపయోగించిన పండ్లు, ఫలాలు, గాజులు, నైవేద్యాలను భక్తులకు అందజేశారు. ధనుర్మాస ఉత్సవాలలో సారే యొక్క ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. తొలుత నూతన బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ ను శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమెను ఆలయ అర్చకులు ఆశీర్వాదం అందజేశారు. ఆలయ పాలకమండలి చైర్మన్- మేనేజర్ స్వామి వారి శేష వస్త్రాలు ఆమెకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగాని కమిటీ సభ్యులు , వాసవి మాత మహిళ సంఘం సభ్యులు, కోదండ రామాలయ భక్త బ ృందం, బాలాజీ సత్సంగ సభ్యులు, ఆలయ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# పొదెం వీరయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వాసు





రక్తదానం చేసి అభిమానం చాటుకున్న జిల్లా నేత దొండపాటి

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-** తెలంగాణ ప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ పొదెం వీరయ్య పుట్టినరోజు సందరేగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దొండపాటి శ్రీనివాసరావు(వాసు) శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం భద్రాచలంలోని పొదెం వీరయ్య నివాసంలో కలసిన వాసు ఆయనకు శాలువా కప్పి గజమాలతొ సన్మానించారు. పొదెం వీరయ్య చేత కేక్ కట్ చేయించి జన్మదిన శభాకాంక్షలు తెలిపారు. అనంతరం పొదెం వీరయ్య పుట్టినరోజు సందర్బంగా ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరంలొ స్వయంగా పాల్గొన్న దొండపాటి వాసు రక్తదానం చేసి వీరయ్యపై తనకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జనరల్ సెక్రటరీ షేక్ షఫీ,దొండపాటి వాసు యువసేన నాయకులు కల్లోజి దినేష్, రానా, మండల కాంగ్రెస్ యువ నాయకులు సముద్రాల పవన్,ఉదయ్, పుతిన్, అన్నారుపాడు యూత్ నాయకులు చంటి, కళ్యాణ్, సురేష్, గణేష్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసులు దాడి..

### నలుగురు వ్యక్తులు అరెస్ట్

### నాలుగు ద్విచక్ర వాహనాలు, రూ 11,310 స్వాధీనం..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలోని గురువాయిగూడెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంతో స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో పేకాట స్థావరం పై శుక్రవారం మెరుపు దాడి నిర్వహించారు. ఈ క్రమంలోనే పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను, నాలుగు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్ ఫోన్లు, రూ 11,310 లను వారి వద్ద నుండి స్వాధీన పరుచుకున్నట్లు స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. ఈ దిశలోనే పేకాట ఆడుతున్న ఇంకో ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నట్లు ఆయన తెలుపగా నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# రౌడీయిజానికి పాల్పడితే కఠిన చర్యలు

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే జైలుకే : డీఎస్పీ రవీందర్ రెడ్డి



**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్) –** ఎవరైనా రౌడీయిజానికి పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని మణుగూరు డీఎస్పీ వి. రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. రౌడీయిజంపై ఉక్కుపాదం మోపడం తమ ప్రధాన లక్ష్యమని డీఎస్పీ తెలిపారు. నేరాలకు దారి తీసే పరిస్థితులను ముందుగానే గుర్తించి అరికట్టాలనే ఉద్దేశంతో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. ముఖ్యంగా మహిళలపై నేరాలకు పాల్పడే వారి కార్యకలాపాలను పూర్తిగా అణచివేసేందుకు ప్రత్యేక ద ృష్టి సారించామని వెల్లడించారు. ప్రజలను భయపెడుతూ, ఇబ్బందులకు గురిచేస్తూ దాడులకు పాల్పడుతున్న వారిపై ప్రత్యేక నిఘా పెట్టి కఠినంగా వ్యవహరిస్తామని డీఎస్పీ తెలిపారు. మణుగూరు పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక స్వాధీనం



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని చీపురుగూడెం గ్రామ శివారులో శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ఆంధ్ర నుండి తెలంగాణ ప్రభుత్వం నుండి ఎటువంటి పర్మిషన్ లేకుండా వస్తున్న ఇసుక తరలిస్తున్న లారీని తాసిల్దార్ వారి సహాయంతో ఇసుకను స్వాధీనం చేసుకొని, లారీని సీజ్ చేయడం జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళితే చీపురుగూడెం గ్రామశివారులో లారీని ఆపి రోడ్డుపై ఇసుక అన్ లోడ్ చేసినారని వచ్చిన సమాచారం మేరకు అక్కడికి వెళ్ళగా రోడ్డుపై ఇసుక ఉండి, అక్కడ నుండి లారీ వెళ్ళిపోయినదని సమాచారం . అట్టి ఇసుకను దమ్మపేట తాసిల్దారు వారికి తెలియపరచి వారి సహాయంతో ఆ ఇసుకను సీజ్ చేసి, అలాగే అక్రమంగా ఇసుక తీసుకొని వస్తున్న లారీ గురించి ఎంక్వయిరీ చేయడం జరుగుతుందన్నారు. లారీకి సంబంధించి రిజిస్ట్రేషన్ నెంబర్ కూడా తెలిసిందని, లారీపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# మన్యంపై పొగ మంచు



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మన్యంలో పొగ మంచు తెల్లవారుజాము నుంచే వర్షపు జల్లులా కురవడంతో ఏజెన్సీ గ్రామాలపై మంచు దుప్పటి కమ్మేసింది. ఆళ్లపల్లి మండలంలో గురు,శుక్రవారం పొగ మంచు కమ్ముకోవడంతో పది దాటినా సూర్యకిరణాలు పుడమిని తాకలేదు. మంచుకు తోడు.. చలి ఎక్కువగా ఉండడంతో ఏజెన్సీలో ఉష్?గ్రతలు పడిపోతున్నాయి. దీంతో ఏజెన్సీ వాసులు, మంచుకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మంచు సాగలో సాలె గూడు లెక్క మంచు బిందువులు అల్లుకొని ప్రతిబింబపు అందాలు కనువిందుగా సూర్య ప్రతినిధి చరవాణిలో శుక్రవారం బంధించింది.

# ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన దేవానాయక్



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాచలం మాజీ శాసనసభ్యులు, తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ పోడెం .వీరయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా దేవా నాయక్ పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు పాటుపడాలి

### బాల కార్మికులు కనిపిస్తే 1098,డయల్ 100కు సమాచారం అందించండి.

### చిన్న పిల్లలతో వెట్టిచాకిరి చేయిస్తే క్రిమినల్ కేసులు

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్) –** జిల్లాలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటుపడాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపునిచ్చారు. జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్– 11 కార్యక్రమంలో భాగంగా, పోలీస్ అధికారులు, చైల్డ్ వెలేౌర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ తదితర విభాగాల అధికారులతో ఎస్పీ కార్యాలయంలోని కానారేన్స్ హాల్‌లో శుక్రవారం ఈ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలతో ఎవరు వెట్టిచాకిరి చేయించినా, బలవంతంగా భిక్షాటన చేయించినా నూతన చట్టాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లాలోని కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, ఇల్లందు, మణుగూరు అనే ఐదు సబ్ డివిజన్లలో ఐదు ప్రత్యేక బ ృందాలు ఏర్పాటు చేసి, అన్ని శాఖల సమన్వయంతో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆపరేషన్ స్మైల్–11 లో భాగంగా, 18 సంవత్సరాల లోపు కిరాణా దుకాణాలు, మెకానిక్ షాపులు, హొటళ్లు, ఫ్యాక్టరీలు, రోడ్లపై భిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం, అవసరమైతే పిల్లలను చైల్డ్ కేర్ హోమ్స్‌కు తరలించడం జరుగుతుందని తెలిపారు. చిన్న పిల్లలతో వెట్టిచాకిరి చేయించినా, బలవంతంగా భిక్షాటనకు పాల్పడినా నూతన చట్టాలను అనుసరించి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. బాలల హక్కుల సంరక్షణ ద్వారానే సంపూర? మానవాభివ ృద్ధి సాధ్యమవుతుందని, ఆ దిశగా అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే 1098 చైల్డ్‌లైన్, డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. చిన్నపిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా, వారి ముఖాల్లో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని బాధ్యతగా నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్బీ ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్, డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, ఐటీ సెల్ ఇన్స్ పెక్టర్ రాము, డీడబ్ల్యూఓ స్వర?లత లెనినా, సీడబ్ల్యూసీ సభ్యులు అంబేద్కర్, సాదిక్ పాషా, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు షరూద్దీన్, డీసీపీవో హరి కుమారి, చైల్డ్‌లైన్ కో–ఆర్డినేటర్ సందీప్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ మాధవరావు, కేఎస్సీఎఫ్ కో–ఆర్డినేటర్ రాజేష్, షీ టీం ఎస్సై రమాదేవి, ఎస్సైలు విజయ, రాజేష్, సమ్మిరెడ్డి, రాఘవయ్య, లక్ష్మణ్‌తో పాటు ఆపరేషన్ స్మైల్–11 ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాకర్ల గ్రామ కూడలిలో సెంట్రల్ లైటింగ్ వెలుగులు

### ఎస్ సి సి ఎల్,సిఎస్ఆర్ సంస్థల సహకారంతో సెంట్రల్ లైట్ ఏర్పాటు





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని కాకర్ల గ్రామ కూడలి శుక్రవారం సాయంత్రం సెంట్రల్ లైటింగ్ వెలుగులతో నిండింది. గ్రామ కూడలిలో ఎస్‌సిసి ఎల్,సిఎస్ఆర్ సంస్థల ఆర్థిక సహకారంతో గ్రామంలో సెంట్రల్ లైటింగ్ పోల్ ను ఏర్పాటు చేసి లైట్ లను అమర్చారు. లైటింగ్ పోల్ నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ బానోత్ బుల్లి, కాకర్ల పంచాయతీ కార్యదర్శి నానిబాబు పర్యవేక్షణలో జరిగాయి. శుక్రవారం సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించారు. కాకర్ల గ్రామస్తులు లైటింగ్ నిర్మాణ పనులను ఆసక్తిగా తిలకించారు.

# యాసంగి పంటకు యూరియా రైతులు సద్వినియోగంచేసుకోగలరు

### వ్యవసాయ శాఖ అధికారి అనిల్ కుమార్



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల స్టాకును ఆకస్మికంగా తనిఖీ చేసి వ్యవసాయ శాఖ అధికారి అనిల్ కుమార్ సందర్శించారు. మండల వ్యాప్తంగా అన్ని ఎరువుల దుకాణాలలో మొత్తంగా కలిపి 1320 బస్తాల యూరియా అందుబాటులో ఉన్నదని, ప్రస్తుత యాసంగి సీజన్ కు సరిపడా యూరియా అందుబాటులో ఉన్నదని రైతులు సద్విని యోగం సుకోవాలని కోరారు. అంతేకా కుండా యూరియా కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని యాసంగిలో వారు వేసిన పంట యొక్క విత్తనాల బిల్లుల ఆధారంగా వారు ఎరువులను పొందవచ్చు అని పేర్కొన్నారు. అనంతరం ఫెర్టిలైజర్ మొబైల్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించారు.

# పొదెం వీరయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంగీలాల్ నాయక్



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** తెలంగాణ ప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ పొదెం వీరయ్య పుట్టినరోజు సందర్బంగా జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం భద్రాచలం లొని ఆయన నివాసంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ పొదెం వీరయ్యను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు ఏర్పాటు చేసిన కేక్ ను వీరయ్య కట్ చేసారు. అనంతరం ఆయన అభిమానులు స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు ఆర్కె నాయుడు,అనంతారం సర్పంచ్ కొరసా రమేష్, కిషన్, అనిల్ నాయక్,శ్రీను నాయక్, ఉసికల వెంకటేశ్వర్లు, వీరభద్రం, రవిచంద్ర, తాటి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

### ఎన్నికల సన్నాహక సమావేశంలో బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)-** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటి అత్యధిక స్థాయిలో అభ్యర్థులను గెలిపించుకోవాలని భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. స్థానిక "ఆర్య వైశ్య కళ్యాణ మండపం"లో జరిగిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ప్రభాకర్ రెడ్డి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. పంచాయతీ ఎన్నికల సూర్తీ తో మున్సిపల్ ఎన్నికల్లో కూడా సత్తా చాటాలని పిలుపునిచ్చారు,ఈ సందరరేగా 24 వార్డులనుండి పోటీకి ఉత్సాహంగా ఉన్న ఆశావహులైన వారి పేర్లు నమోదు చేయగా 36 మంది సిద్ధంగా ఉండడం ఎంతో సంతోషకరమని ఆనందం వ్యక్త పరుస్తూ వార్డుల్లోని సమస్యలు గుర్తించి పోరాటం చేస్తూ,కేంద్ర ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారులను కలిసి ఓటు ను అభ్యర్థించాలని కోరారు.అదేవిధంగా ఈ 12 సంవత్సరాలలో ఇల్లందు మున్సిపాలిటీకి కేంద్రం ద్వారా ఎన్ని నిధులు వచ్చాయో తెలుపుతూ,మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు స్థానికి ఎమ్మెల్యే సిఫారసు చేసిన కాంట్రాక్టర్ అందుబాటులో లేక నిరుపేదల గ ృహ నిర్మాణం నిలిచిపోవడం జరిగిందని ఈ విషయంలో కార్యకర్తలు ఆందోళన నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఎట్టి పరిస్థితుల్లో ఈ సారి ఇల్లందు మున్సిపాలిటీలో బీజేపీ జండా ఎగరాలని, ఎగురుతుందని ఆశాభావం వ్యక్తపరిచారు.పట్టణ అధ్యక్షురాలు సుచిత్ర పాసి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మావునూరి మాధవ్, జిల్లా ఓబీసీ నాయకులు శాసనాల రామయ్య, జిల్లా మహిళా మోర్చ నాయకురాలు పెద్దబోయిన సునీత, మోకాళ్ల శిరీష,ప్రధాన కార్యదర్శి రేవల్ల నాగరాజు, కార్యదర్శి మందవరాజు శ్రీనివాస్, రాజ్ కుమార్ పాసి, డీకే శ్రీనివాస్ బొడపాటి శ్రీనివాస్, శివశంకర్,సేనాపతి మురళీ క ృష?,హంటర్ సతీష్, రాహుల్కొలారియా ,తదితరులు పాల్గొన్నారు.

# రామాలయ భజన మందిరంలో తిరుప్పావై ఉత్సవాలు ప్రారంభం





**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-**
పాల్వంచ లో భజనమందిర రామాలయం లో ధనుర్మాసం తిరుప్పావై ఉత్సవాలలో భాగంగా విశేషమైన పాశురం 'ఉన్న మదగళిత్త' లక్ష్మీఅనుగ్రహం పొందే రోజు (ఈ పాశురముతో నీళాదేవిని నిద్ర లేపుతున్నారు గోదమ్మ)నందగోపుని ముద్దుల కోడలా! ఓ నీళాసుందరీ దేవీ! నిద్రనుండీ మేలుకోవమ్మా! కమ్మనైన పువ్వులతో సుగంధాలు వెదజల్లే కురులున్న రమణీమణీ! నిద్రలేచి తలుపు తెరవమ్మా! అంతటా కోళ్ళు కోస్తున్నాయి! గురువింద తీగల(మాధవీ లత) పందిళ్ళపైన కోయిల గుంపులు కూతలు పెడుతున్నాయి! పూలబంతులను పట్టుకున్న అందమైన చేతి వేళ్ళున్న శుభాంగీ! నీ నాథుడగు శ్రీక ృష?ని గుణాలను కీర్తించడానికి మేమందరమూ వచ్చినాము! చూడ ముచ్చటైన నీ చేతి గాజులు గల్లు గల్లు మని శబ్దం చేస్తుండగా నీ చేతులతో తలుపు తియ్యవమ్మా! ఓ నీళాదేవీ!తలుపు తీసి మేము నోచుతున్న నోమును ఫలింపచేయుమమ్మా! అని అంటుంది ఆండాళ్ తల్లి ,దానిని పురస్కరించుకొని మన రామాలయం లో మహిళా భక్తుల చేత సాముహిక కుంకుమార్చన కార్యక్రమం తదుపరి సేవాకాలం తీర్థప్రసాద గోషి' జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ,తిరుప్పావై గోషి' సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జననేతకు జననీరాజనం...





### సిపిఎం నాయకులు ముత్తయ్య అంతిమయాత్ర

### తుదిశ్వాస విడిచే వరకు ఎర్రజెండాను వీడని యోధుడు మెరుగు ముత్తయ్య

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్

### ముత్తయ్య మరణం సామాజిక ఉద్యమాలకు తీరనిలోటు

### కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు

### సిపిఎం పాల్వంచ సీనియర్ నాయకులు మెరుగు ముత్తయ్యకు నివాళులర్పించిన రాష్ట్ర జిల్లా నాయకత్వం

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) -** తుదిశ్వాస వరకు ఎర్రజెండాను వీడని గొప్ప యోధుడు మెరుగు ముత్తయ్య అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు అన్నారు. పాల్వంచ మంచికంటి నగర్ సిపిఎం సీనియర్ నాయకులు మెరుగు ముత్తయ్య అనారోగ్యంతో మరణించారు.ముత్తయ్య భౌతిక కాయానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం సిపిఎం టౌన్ కార్యదర్శి తులసి రాం అధ్యక్షతన జరిగిన సంతాప సభలో వారు మాట్లాడుతూ కారేపల్లి మండలంలో దొరల పెత్తనానికి వ్యతిరేకంగా సిపిఎం నిర్వహించిన పోరాటాలలో ముత్తయ్య అగ్రభాగాన ఉన్నాడని అన్నారు.ఆనాడు భూస్వాముల దాడుల నుండి ముత్తయ్యను కాపాడుకోవడానికి పార్టీ కొత్తగూడెం పంపించదని తెలియజేశారు.ముత్తయ్య కొత్తగూడెం వచ్చాక కూడా సిపిఎం నాయకత్వంలో జరిగిన ఇళ్ళ స్థలాల పోరాటంలో జైల్లు నిర్బంధాలను ఎదుర్కొన్నాడని తెలియజేశారు. కాసాని ఐలయ్య తో కలిసి ఇళ్ల స్థలాల పోరాటంలో కీలకపాత్ర పోషించి మంచి కంటి నగర్ లో 1600 మందికి ఇళ్ల పట్టాలు ఇప్పించడంలో మెరుగు ముత్తయ్య ఎనలేని క ృషి చేశారని అన్నారు. మంచి కంటి నగర్ ఏర్పడడానికి తన జీవితాంతం క ృషి చేశారని కొనియాడారు. మంచి కంటి నగర్ ఏర్పడిన తర్వాత రోడ్లు మంచినీళ్లు కరెంటు సౌకర్యం కొరకు కూడా ఆనాటి ప్రభుత్వాలపై పోరాటాలు నడపడంలో ముత్తయ్య ముందంజలో ఉన్నాడని తెలియజేశారు. మంచి కంటి నగర్ ప్రాంతానికి ఒక పెద్దదిక్కుగా ముత్తయ్య వ్యవహరించాడని మంచికంటి నగర్ ప్రజల కష్టాల్లో భాగస్వాములు అవుతూ పేదవారి తరఫున పోరాడటమే ముత్తయ్యకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, మందలపు జ్యోతి, లిక్కి బాలరాజు, ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్, కె నరేందర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవికుమార్, కొండబోయిన వెంకటేశ్వర్లు, కోబల్ నాయకులు కే సత్య వాణి, ఎస్ లక్ష్మి, నిరంజన్, క్రాంతి, మాధవి, ఇంజా రాములు, ఏనుగుల రాములు, సులోచన, కుటుంబ సభ్యులు అనసూర్య, ప్రవీణ్, అనిల్, విష?, తదితరులు పాల్గొన్నారు.

# ముష్టి గింజల వ్యాపారం అక్రమార్కుల స్వాపానం

### సంబంధిత అధికారుల కనుసందులో భారీగా తరలింపు

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** ఆదివాసి గిరిజనులు సేకరించే అటవి ఉత్పత్తులు ముష్టి గింజలు ఆళ్లపల్లి మండలంలో మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా ఏజెన్సీ గ్రామాలలో దళారులు తిరుగుతూ జోరుగా ముష్టి గింజల వ్యాపారం కొనసాగిస్తున్నట్లు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మండల పరిధిలోని నడిమిగూడెం పంచాయతీ నుండి ఓ వాహనం ద్వారా ముష్టి గింజలు తరలిస్తున్నారని గ్రామస్తులు సంబంధిత అధికారులకు సమాచారం అందించగా పక్క పంచాయతీ గ్రామస్తుడు ఆ అధికారి ఇద్దరు ముష్టి గింజల వ్యాపారితో బేరసారాలు కుదిరించుకోని స్థానిక స్టేషన్ పరిది నుంచి దాటిచ్చినట్లు విశ్వసీయ సమాచారం.నిఘా ఉండాల్సిన సంబంధిత అధికారులు ముడుపులు తీసుకొని పట్టించుకోక పోవడంతో ముష్టి గింజల వ్యాపారం మండలం నుండి వివిధ జిల్లాలకు జోరుగా రవణా సాగుతున్నట్లు మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే జిసిసి సంస్థకు నష్టం వాటిల్లుతుందని, అటవీ ఉత్పత్తులను గిరిజన సహకార సంస్థ ద్వారా కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని దళారులు ఇష్టానుసారంగా కొనుగోలు చేయకుండా అడ్డుకట్ట వేయాలని స్థానిక గిరిజనులు, మండల ప్రజలు అధికారులు కోరుతున్నారు.



సూర్య
www.suryaa.com
శనివారం 03 జనవరి 2026

# దేశం బాగుకోసం మీరు ఆలోచిస్తే మీ బాగు కోసం దేశ ప్రజలు ఆలోచిస్తారు

**- రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ సయ్యద్ అలీ**






**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

భాష, మతం, కులం, ప్రాంతం, లింగం పేరుతో సమాజంలో పెరుగుతున్న ద్వేష ప్రసంగాలు, ద్వేష నేరాలు దేశ ఐక్యతకు, ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని రాజ్యాంగ పరిరక్షణ వేదిక జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ పేర్కొన్నారు. ద్వేషానికి అడ్డుకట్ట వేయడం దేశ హితం కోసమేనని, రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ఆయన స్పష్టం చేశారు. హేట్ స్పీచ్ %డ% హేట్ క్రైమ్స్ నివారణకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఉత్తర్వు (%+ూ%) తీసుకురావాలన్న నిర?యాన్ని స్వాగతిస్తూ, రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలో శాంతియుత ప్రజా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ వర్గాలకు చెందిన ప్రజలు, యువత, మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న అసత్య ప్రచారం, విద్వేష వ్యాఖ్యలు సమాజంలో విభజనను పెంచుతున్నాయని వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. భావప్రకటన స్వేచ్ఛను అడ్డం పెట్టుకుని ద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేశారు. ర్యాలీని ఉద్దేశించి సయ్యద్ సాదిక్ అలీ మాట్లాడుతూ,"రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించింది. ద్వేష ప్రసంగాలు ఆ రాజ్యాంగ ఆత్మను దెబ్బతీస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఈ అంశంపై తీసుకుంటున్న ముందడుగు ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. దేశం బాగు కోసం మీరు ఆలోచిస్తే, దేశ ప్రజలు మీకోసం ఆలోచిస్తారు" అని అన్నారు. ఖమ్మం నగరంలోని ప్రధాన రహదారుల గుండా సాగిన ఈ ర్యాలీ పోలీసు శాఖ సమన్వయంతో ఎక్కడా ఉద్రిక్తతలకు తావు లేకుండా శాంతియుతంగా కొనసాగింది. "ద్వేషానికి చోటు లేదు %--% రాజ్యాంగమే మా దారి", "విభజన కాదు %--% సమైక్యత కావాలి" అనే నినాదాలు ప్రజల్లో చైతన్యం నింపాయి. ఈ ర్యాలీకి జర్నలిస్టులు, న్యాయవాదులు, విద్యావేత్తలు, పౌరహక్కుల కార్యకర్తలు మద్దతు తెలిపారు. హేట్ స్పీచ్‌పై చట్టం అవసరమే అయినప్పటికీ, మీడియా స్వేఛకు భంగం కలగకుండా, నిజమైన ప్రజాహిత విమర్శలను కట్టడి చేయకుండా స్పష్టమైన మార్గదర్శకాలతో చట్టం అమలవ్వాలని వారు సూచించారు. అలాగే, హేట్ స్పీచ్ %డ% హేట్ క్రైమ్స్ నివారణ దిశగా ముందడుగు వేసిన సిద్ధరామయ్య నేత ృత్వంలోని కరా?టక ప్రభుత్వ చర్యలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీశాయని వక్తలు పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ అంశాన్ని గంభీరంగా పరిగణించి ప్రభుత్వ ఉత్తర్వు (%+ూ%) తీసుకురావడం అభినందనీయమన్నారు. ర్యాలీ మొత్తం "షక్రియా%ౌ% షక్రియా" నినాదాలతో ఖమ్మం నగరం మార్మోగింది. రాజ్యాంగ పరిరక్షణకు, దేశ హితం కోసం తీసుకునే బాధ్యతాయుత నిర?యాల పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని ఈ నినాదాలు ప్రతిబింబించాయని నిర్వాహకులు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ నజీరుద్దీన్. రాజ్యాంగ పరిరక్షణ వేదిక మండల అధ్యక్షులు. సయ్యద్ సైదా. సుభాని ఖలీమ్ గౌస్ పాషా రాజ్యాంగ పరిరక్షణ వేదిక గౌరవ సలహాదారులు సయ్యద్ ఇస్మాయిల్. సయ్యద్ అబ్దుల్ ఘని. ఇబ్రహీం పెంటు సాహెబ్ . టూ టౌన్ బాధ్యులు అల్లా బకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చేసిన

**-గ్రామ సర్పంచ్ కోటి సైదారెడ్డి**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని కోనాయిగూడెం గ్రామంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు వడ్లమూడి.నాగమణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన నూతన వస్త్రాలను పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ కోటి సైదారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం అంగన్వాడి కేంద్రంలోని విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చేయడం సంతోషం అన్నారు. అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషక ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీలో అన్ని నేర్చుకునేలా బోధన అందిస్తున్నారని అన్నారు. అంగన్వాడి కేంద్రాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పుల్లోజి హనుమంతరావు, వార్డ్ మెంబర్స్, అంగన్వాడి ఆయా, పిల్లల తల్లులు, ఆశ వర్కర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆయకట్టు ప్రతి ఎకరాకు సాగు నీరంగంలో లక్ష్యం

**-చెరువు మాధారం ఆయకట్టు నీటి విడుదల చేసిన చైర్మన్**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

చెరువు మాదారం ఎత్తిపోతల పథకం ఆయకట్టు కు ప్రతీ ఎకరాకు సాగు నీరందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు లిఫ్ట్ చైర్మన్ యలగాల భూషయ్య తెలిపారు. ముండలం లోని చెరువుమాధారం ఎత్తిపోతుల పథకం కు సంబంధించిన పంట కాలువ లో ఉన్న జంగిల్ క్లియరెన్స్ ను శుక్రవారం ట్రాక్టర్ ద్వారా తొలిగించి.. నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆయకట్టు పరిధిలోని నేలకొండపల్లి, ముదిగొండ మండలాలలోని వివిధ గ్రామాలలో పంటలకు సరిపడా నీరందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆయకట్టు చివర భూమి వరకు సాగునీరు ఇవ్వాలనే లక్ష్యంతో కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. రైతుల మరియు అధికారుల సహకారంతో లిఫ్ట్ ను విజయవంతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మంత్రి శ్రీనివాస చోరదుతో పోతుల పరకం ఆయకట్టుకు మంచి రోజు రూపొందించినట్లు తెలిపారు. ౖతులు మరియు అధికారుల సహకారంతో లిఫ్ట్ ను విజయవంతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవతో ఎత్తిపోతుల పథకం ఆయకట్టు కు మంచి రోజులు వస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెనికె జానకిరామయ్య, మాజీ సర్పంచ్ మన్నె నగేష్, రైతు ప్రతినిధులు కొండపల్లి శేషయ్య, పర్వత బాబు, బందారు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి

**-చికిత్స పొందుతూ మహిళ మృతి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



వంట చేస్తుండుగా ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి ఇరువురు తీవ్ర గాయాలైయ్యాన ఘటన లో చికిత్స పొందుతూ మహిళ మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రం కు చెందిన ఇందుమతి (50) అనే మహిళ మంగళవారం వంట చేస్తుండుగా గ్యాస్ లీకై ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీంతో ఇందుమతి కి తీవ్ర గాయాలైయ్యాయి. అదే ఇంట్లో ఉన్న అమె కుమారుడు వెంకటేష్ తల్లి ని కాపాడేందుకు ప్రయత్నించే క్రమంలో ఆయన కు కూడ తీవ్రంగా గాయాలైయ్యాయి. కుటుంబ సభ్యులు తొలుత ఖమ్మం లోని ఓ ప్రవేట్ హస్పిటల్ చికిత్స చేయించారు. ఇందుమతి పరిస్థితి విషమించటంతో హైద్రాబాద్ లో చేర్పించారు. చికిత్స పొందుతూ శుక్రవారం హస్పిటల్ లో మృతి చెందింది. పలువురు ఆమె మృతికి సంతాపం ను వ్యక్తం చేశారు.

# గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి

**-గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని నేలకొండపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత సూచించారు. మండలం లోని సింగారెడ్డిపాలెం గురుకుల పాఠశాలలో శుక్రవారం తన చాంబర్ లో విలేకర్ల సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...2026-27 విద్యా సంవత్సరం లో ఐదు నుంచి 9 వ తరగతులలో ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఐదోవ తరగతి ప్రవేశం కోరకు ఈ నెల 21 వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు కుల, ఆధార్, జన్మదిన ధ్రువీకరణ పత్రాలతో పాటు రెండు పాస్పోటో లతో ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలనీ అన్నారు. ఒక్కో పాఠశాలకు 80 సీట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఫిబ్రవరి 22న ఉదయం 11 గంటల నుంచి 1గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున విద్యార్థులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# అన్నం సేవా ఫౌండేషన్‌ను సందర్శించిన ఫారెస్ట్ ఉన్నతాధికారులు

## -ఫౌండేషన్‌కు వంట చెరుకు విరాళం అందజేత







**ఖమ్మం (సూర్య బ్యూరో)** సామాజిక సేవా కార్యక్రమాల భాగంగా భద్రాద్రి సర్కిల్ చీఫ్ కంజర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ భీమా నాయక్, డిస్ట్రిక్ ఫారెస్ట్ ఆఫీసర్ సిద్ధార్థ విక్రమ్ సింగ్, డివిజనల్ ఆఫీసర్ మంజుల ఉదయం అన్నం ఫౌండేషన్ ను సందర్శించారు. ఈ సందరరేగా అధికారులు ఫౌండే షన్‌లో ఆశ్రయం పొందుతున్న వారికి స్వయంగా అల్పాహారం (టిఫిన్లు) అందజేసి వారి పట్ల ఆప్యాయతను వ్యక్తం చేశారు. అదేవిధంగా, వంట తయారీకి అవసరమైన వనరులు సులభంగా అందుబాటులో ఉండేలా సేవాభావంతో ముందుకు వచ్చిన సా%--%మిల్ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో వంట కొరకు కట్టెలు 6 టన్నులు అన్నా ఫౌండేషన్‌కు విరాళంగా అందజేశారు. అన్నా ఫౌండేషన్ ద్వారా నిరంతరం పేదలు అనాథలకు సేవలందిస్తున్న అన్నం శ్రీనివాసరావు నాయకత్వాన్ని ఫౌండేషన్ సభ్యుల త్యాగసూర్తేని అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందరరేగా అటవీ శాఖ సిబ్బందితో కలిసి ఫౌండేషన్ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. సమాజానికి వారు అందిస్తున్న సేవలు సూర్తేదాయకమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.ఆర్. ఓ ఖమ్మం, టాస్క్ ఫోర్స్ అండ్ టీం, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, సా-మిల్ అసోసియేషన్ ప్రతినిధులు అన్నం ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీ క్లబ్ సెక్రటరీకి ఘన సన్మానం

## - మోతుకూరి నాగేశ్వరరావు
## - సాయి ప్రభాత్ నగర్ ప్రముఖులు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** జూబ్లీ క్లబ్ సెక్రెటరీ కి ఘన సన్మానం చేసిన సాయి ప్రభాత్ నగర్ ముఖ్య నేతలు. మోతుకూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ జూబ్లీ క్లబ్ ప్యానెల్ ఉన్న అందర్నీ కలుపుకొని పోయి జూబ్లీ క్లబ్ అభివ ృద్ధి కి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. శాలువా, దండ వేసి మోతుకూరి నాగేశ్వరావుని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం ముఖ్య నేతలు వజ్జ శ్రీనివాసరావు, నవీన్, రాయల శ్రీనివాసరావు, కొంకా స్వరూప్ చౌదరి పాల్గొన్నారు.

# మంగళ్ తండా లో ముమ్మరంగా పారిశుద్ధ పనులు.....



**కూసుమంచి సూర్య మేజన్ న్యూస్....** మండలంలోని మంగళ్ తండా గ్రామ శివారు బికారి తండా లో గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ గూగులోతు మాధవి రామారావు ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టారు.

సర్పంచి గ్రామంలో పారిశుద్ధ పనుల్లో భాగంగా గ్రామ శివారు బికారి తండా రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను రోడ్డు సైడ్ పారిశుద్ధ పనులను చేపట్టారు. డోజర్ కూలీలతో అన్ని వీధులను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీర వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు..

# జనవరి 4న రాష్ట్రస్థాయి చదరంగ పోటీలు

## -ఓపెన్ అండ్ అండర్ 6, 8, 10, 12 విభాగాలుగా బాల, బాలికలకు విడివిడిగా పోటీలు
## - ఇల్లందు క్రాస్ రోడ్ లోని 'హరిత గార్డెన్స్' లో 'ఖమ్మం వీరాస్ చెస్' వారిచే రాష్ట్రస్థాయి చదరంగా పోటీలు,- బ్రోచర్ ను విడుదల చేసిన టోర్నమెంట్ డైరెక్టర్ టి. వీరన్న





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ఖమ్మం జిల్లా నుండి జాతీయ, అంతర్జాతీయ చెస్ ఛాంపియన్లను తయారు చేయడమే తమ లక్ష్యమని 'ఖమ్మం వీరాస్ చెస్' డైరెక్టర్ తేజ వీరన్న అన్నారు. ఖమ్మం నగరంలోని చతురంగ అకాడమీ నందు శుక్రవారం రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్ బ్రోచర్ ను నేషనల్ కోచ్ శివక ృష?, సీనియర్ ప్లేయర్ బి. వెంకటేష్ తో కలసి విడుదల చేశారు. ఈ సందరరేగా డైరెక్టర్ తేజావత్ వీరన్న మాట్లాడుతూ.. జనవరి 4న ఇల్లందు క్రాస్ రోడ్ లోని హరిత గార్డెన్స్ లో రాష్ట్రస్థాయి చదరంగా పోటీలను నిర్వహించడం జరుగుతున్నదని, ఈ పోటీలలో ఓపెన్ కేటగిరి తోపాటు అండర్ 6, 8, 10, 12 విభాగాలుగా బాల, బాలికలకు విడివిడిగా పోటీలను నిర్వహించి బహుమతులను ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వారి క్రీడను అభివ ృద్ధి పరుచుకోవాలని అన్నారు. పూర్తి వివరాలకు 8328102378, 9491357631 నెంబర్స్ సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కోచ్ శివక ృష?, సీనియర్ ప్లేయర్ బి. వెంకటేష్, టోర్నమెంట్ డైరెక్టర్ తేజావత్ వీరన్న పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్ బస్సు బోల్తా పడి విద్యార్థులు గాయపడిన ఘటనపై ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి విచారం



**ఖమ్మం (సూర్య బ్యూరో):** పెనుబల్లి మండలం గణేష్ పాడు కాల్వ వద్ద ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు బోల్తా పడిన దురెటనలో అందులోని విద్యార్థులు గాయపడిన విషయం తెలుసుకుని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడాలని, విద్యార్థులంతా కోలుకొని సురక్షితంగా హాస్పిటల్ నుంచి బయటకు రావాలని ఈ సందరరేగా ఆకాంక్షించారు.

# నేడు.. కొత్తగూడెం పట్టణంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పర్యటన



**ఖమ్మం (సూర్య బ్యూరో):** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ లో పర్యటిస్తారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశాలకు హాజరవుతారు. తొలుత ఉదయం 9 గంటలకు 49వ డివిజన్, ఆ తర్వాత వరుసగా 11వ డివిజన్, 12వ డివిజన్, 13వ డివిజన్, 14వ డివిజన్, సాయంత్రం 6 గంటలకు 15వ డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశాలకు హాజరవుతారు. ఈ మేరకు ఎంపీ క్యాంప్ కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడుదలైంది.